నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం సెప్టెంబర్ 20 , 2024 www.navatelangana.com

లైంగికదాడి నిందితునికి రిమాండ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 18వ తేదీన నల్లగొండ పట్టణంలో హిందూపూర్‌లో వృద్ధురాలిపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడు కృష్ణ (25)ను అరెస్ట్ చేసి చేసినట్టు వన్ టౌన సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై శిక్షణ

నవతెలంగాణ -చిట్యాల

మండలంలో గురువారం ఉపాధి హామీ చట్టంలో నమోదు చేసుకున్న 40 మంది కి ఏపీవో శ్రీలత ఒకరోజు శిక్షణ ఇచ్చారు. పలు రకాల పనులు కొలతల గురించి ఉపాధి హామీలో నమోదు చేసుకున్న పేర్లు ఉన్నవారికి ఒకరోజు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ధి వీరయ్య,టెక్నికల్ అసిస్టెంట్ కల్లూరి వినోద్ కుమార్, ఎం ఝాన్సీ, ఎస్ సునీత, బ్రహ్మాచారి, రాధా, మర్రి రమేష్, పారిజాత తదితరులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నాంపల్లి



టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుంకిశాల ,బండ తిమ్మాపురం, దేవత్ పల్లి, రాజ్య నాయక్ తండ, చల్లవానికుంట పాఠశాలలను సందర్శించి సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ ,మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, బక్క దీవంత, పల్లేటి వెంకటయ్య , శంకరయ్య కొమ్ము నరేష్, చంద్రశేఖర్, రిస్పా జ్యోతి , శిరీష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కాగుతున్న... నూనె



● దిగుమతి సుంకం భారం ● భారీగా పెరిగిన ధర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వంట నూనెలు ప్రియం అయ్యాయి. ముడి పామాయిల్, సోయాబీన్, సన్ ఫ్లవర్ ఆయిల్ పై 20 శాతం దిగుమతి సుంకం (బేసిక్ కస్టమ్స్ డ్యూటీ) విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గత ఆరు రోజుల క్రితం నిర్ణయం తీసుకుంది. దీంతో నూనె ధరలు అమాంతం పెరిగాయి. శుద్ధి చేసిన (రిఫైన్డ్) పామాయిల్, సోయా, సన్ ఫ్లవర్ నూనెల పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుతం ఉన్న 12.5 నుండి 32.5 శాతానికి పెంచారు. భారత్ లో నూనె గింజల ధరలు క్షీణిస్తున్న కారణంగా దేశీయ రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వంట నూనె ధరలకు రెక్కలు వచ్చాయి.

నూనెల ధరలు...

సన్ ఫ్లవర్ నూనె 15 కిలోల డబ్బా ఖరీదు ఆరు రోజుల క్రితం రూ. 1800, కాగా ప్రస్తుతం దాని ధర రూ. 2050. 15 లీటర్ల డబ్బా గతంలో 1650 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1800 లకు చేరింది. పామాయిల్ 15 కిలోల డబ్బా ఖరీదు మొన్నటిదాకా రూ. 1600. ఇపుడది రూ. 1780కు ఎగబాకింది. సన్ ఫ్లవర్ కేజీ నూనె గత ఆరు రోజుల క్రితం 120 రూపాయలు ఉండగా ప్రస్తుతం 140కి, లీటర్ 110 నుండి 130కి చేరింది. అదేవిధంగా పామాయిల్ ఒక కేజీ 110 నుండి 130 రూపాయలకు, లీటరు 100 నుండి 120 కి పెరిగింది. కారణం.. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే నూనెలపై దిగుమతి సుంకాన్ని కేంద్రం పెంచడంతో గత శుక్రవారం అర్ధరాత్రి నుంచే ధరల్లో పెరుగుదల పరుగులు తీసింది. అయితే హెూల్‌సేల్ ధర కంటే కిరాణా దుకాణాలలో మరో ఐదు నుంచి పది రూపాయలు ఎక్కువగా విక్రయిస్తున్నారు.

పోపు పెట్టాలన్నా...

కూర రుచిగా ఉండాలన్నా.. అట్టు వేయాలన్నా.. గారె వేయించాలన్నా... వంట నూనె ఉండాల్సిందే. ఇది లేకుండా ఆహార పదార్థాల తయారీని ఊహించలేం, ఇప్పుడా వంట నూనె ధరల మంటతో సలసల కాగుతోంది. ఒక్కసారిగా కిలోపై రూ. 20కి పైగానే పెరిగింది. వంటింటి బడ్జెట్ ఒక్కసా రిగా గాడి తప్పే పరిస్థితి ఏర్పడింది. ఎక్కువమంది ఉపయోగించే పామాయిల్, పొద్దు తిరుగుడు నూనె ధరలు భారీగా పెరిగాయి. విదేశీ దిగుమతులపై దిగుమతి సుంకాన్ని కేంద్రం పెంచడంతో గత శుక్రవారం అర్ధ రాత్రి నుంచే పెరిగిన ధరలు అమ ల్లోకి వచ్చాయి. ఇది తెలిసి శనివారం నుండి దుకాణాలకు వెళ్లిన వినియోగదారులకు రిక్తహస్తాలు ఎదురయ్యాయి. నిల్వల్లేవని కొంతమంది వ్యాపారులు చెప్పగా.... పాత ధరల్లో కొనుగోలు చేసిన వంట నూనెను కొత్త ధరల్లో అమ్మలేక కొందరు వ్యాపారులు నిల్వల్లేవని చెప్పడం గమనార్హం. వారం రోజుల కిందట సొమ్ము చెల్లించుకుని డెలివరీ ఇవ్వాల్సిన ట్యాంకర్లకు సంబంధించి మొత్తాన్ని వ్యాపార సంస్థలు వ్యాపారులకు తిరిగిచ్చేశాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా సొమ్ము చెల్లిస్తే సరఫరా చేస్తామని షరతు విధించాయి. దీంతో రిటైల్ వ్యాపారులు శనివారం నుంచి పెరిగిన ధరల ప్రకారమే విక్రయించారు.

నెలకు రూ. 10 కోట్ల అదనం..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకు సుమారు 70 లక్షల కిలోల వంట నూనెను వినియోగిస్తున్నట్టు నూనె విక్రయదారులు పేర్కొంటున్నారు. ఒక్కసారిగా కిలోపై కనిష్టంగా రూ. 20 పెరిగినందున నెలకు సుమారు రూ. 10 కోట్ల వరకు వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. దసరా, దీపావళి వంటి ముఖ్య పండుగలు వరుసగా ఉన్న నేపథ్యంలో నూనె వాడకం భారీగా పెరుగుతుంది. ఆ మేరకు భారం పడనుంది.

కల్తీకి రెక్కలు..

మార్కెట్లో వంట నూనె లూజు విక్రయాల పేరుతో కల్తీకి అవకాశం ఉంది. రోడ్డు పక్కన ఉండే టిఫిన్ సెంటర్లు, చిన్న హెూటళ్లు, మాంసాహారం విక్రయించే వారు ఎక్కువగా లూజు వంటనూనె కొనుగోలు చేస్తుంటారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న నూనె మిల్లుల నుండి నల్లగొండ చుట్టుపక్కల మండలాలు, గ్రామాలకు చెందినవారు లూజుగా డబ్బాల్లో కొనుగోలు చేస్తున్నారు. హెూల్‌సేల్ వ్యాపారుల వద్ద డబ్బాలు కొనుగోలు చేసి పల్లెల్లో విక్రయించేవారూ ఉన్నారు. లూజు విక్రయాలను అడ్డం పెట్టుకుని కొంతమంది కల్తీ విక్రయించే అవకాశాలున్నాయి.

తనిఖీలు అవసరం..

నల్లగొండ జిల్లా కేంద్రంలో గతంలో ఆయిల్ మిల్లులలో తనిఖీలు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు కల్తీ నూనెను గుర్తించిన సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం వంట నూనె ధరలకు రెక్కలు రావడంతో కల్తీ జరిగేందుకు అవకాశం ఎక్కువగా ఉంది. కల్తీ ని అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు రైస్ మిల్లులను తనిఖీ చేసి నూనె కల్తీని అరికట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

జమిలీ ఎన్నికల విధానం సరికాదు

● సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిఅన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ గట్టుపల టౌన్ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. ఓట్ల రాజకీయం కోసం చరిత్రను ఒకేకరిస్తారా, వీర తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించి, రాచరికానికి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడని చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. తెలంగాణ ప్రాంతంలోవెట్టి చాకిరి, దొరల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంజరిగిందన్నారు. ఈ పోరాటంలో మొదటి తూటాకు దొడ్డి కొమరయ్య బలయ్యారన్నారు. ఆనాటికాంగ్రెస్ ప్రభుత్వంలోవేలాదిమంది కమ్యూనిస్టులు మరణించారన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టులు పోరాడారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రకు బీజేపీ మత రంగు పూస్తుందన్నారు. ఎన్నికల ముందుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుప్రజలకు ఇచ్చినహామీలనువెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీకొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికీ కూడారుణమాఫీని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గట్టుపల్ టౌన్ శాఖ కార్యదర్శిగాకర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, గట్టుపల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, సీనియర్ నాయకులు ఎండి. రబ్బాని, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,కుకునూరు నగేష్,సిపిఎం నాయకులుఖమ్మం రాములు,పెదగాని నరసింహ,ముసుకు బుచ్చిరెడ్డి,నల్లవెల్లి బిక్షం,పసుపుల చెన్నయ్యకె. నరసింహ, జ్ఞానేశ్వరి, ఉష, రాములమ్మ, అంశమ్మ, సావిత్రమ్మ, యాదమ్మ లక్ష్మమ్మతదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలకు కనీస వేతనమివ్వాలి

● డీపీఓ క్యాడర్ కల్పించాలి
● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
● రెండవ రోజు కొనసాగిన ఆరోగ్య మిత్రల సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గత 17 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ పథకంలో విధులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య మిత్రలు చేస్తున్న సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. మొదటిరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యమిత్యాలు హైదరాబాద్‌లో సమ్మె ప్రారంభించారు. రెండవ రోజు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు సమ్మె కొనసాగింది. ఈ నిరవధిక సమ్మెను గురువారం తుమ్మల వీరారెడ్డి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. గత 17 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న ఆరోగ్య మిత్రలకు కనీస వేతనాలు లేకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంపు చేసిందని, అయినా ఆరోగ్య మిత్రలను మాత్రం విస్మరించిందని విమర్శించారు. పేద ప్రజలకు సేవలు అందించే ఆరోగ్య మిత్రలు చనిపోతే కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేకపోవడం దౌర్భాగ్యకరమైన విషయం అన్నారు. హెల్త్ స్కీములో పనిచేసే వారికి హెల్త్ కార్డు లేకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీస వేతనాన్ని 26 వేలకు పెంచి పీఆర్‌సీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య మిత్రాలకు డీపీఓ (డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్) క్యాడర్ హెూదా కల్పించాలని, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజులలో అన్ని సేవలను బంద్ చేసి సమ్మెను మరింత వృద్ధితం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆరోగ్య మిత్రల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమ్మెలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే నరేష్, గోవింద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సైదులు, ఆరోగ్య మిత్రలు చెరుకు మల్లయ్య, రవి, లింగస్వామి,భోజ్యానాయక్, వేణు, రాధ, వినోద, సునీత, మధు, తదితరులు పాల్గొన్నారు.

'అరెస్టులతోనే నడుస్తున్న పాలన'



మిర్యాలగూడ



మాడుగులపల్లి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు లక్షల రైతు రుణమాఫీ కై ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జిల్లా రైతుబంధుసమితి మాజీఅధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో రావడానికి ముఖ్య కారణమైన 2 లక్షల రైతు రుణమాఫీలో కేవలం 46శాతం మాత్రమే వేయడం జరిగిందని, రుణమాఫీ పూర్తిగా జరగలేదన్నారు. జూన్ నెలలో వేయాల్సిన వానాకాలం ఎకరానికి 15 వేల రైతుభరోసా రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతులకు రైతుబంధు పడుతుండేదని, రైతుల కొరకు నిరసన వ్యక్తం చేస్తుంటే ఈ అక్రమ అరెస్టులు ఏంటని ఆయన ప్రశ్నించారు. అరెస్టులతోనే ప్రభుత్వాన్ని నడుపుతారా? డిసెంబర్ 9 ఇస్తానన్న కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు ఓట్లేశారని, అదే ప్రజల నోట్లో మన్ను కొట్టే విధంగా ఉందన్నారు.

సీపీఐ, సీపీఎం నాయకుల అరెస్ట్...

మిర్యాలగూడరూరల్ :రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి సీపీఐ పార్టీ పిలుపు ఇవ్వలేదని అయినా కాని సీపీఐ పార్టీ నాయకులను రూరల్ పోలీసులు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మట్టి మనిషి పాండురంగారావులు అన్నారు. ప్రజాభవన్ ముట్టడి పిలుపును దృష్టిలో ఉంచుకోని ముందస్తుగా సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీల నాయకులను ఆరెస్ట్ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

మాడుగులపల్లి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునివ్వడంతో అందులో భాగంగా గురువారం తెల్లవారుజామున మాడుగులపల్లి పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇట్లాంటి అరెస్టులు అప్రజాస్వామికమని పుల్లెంల శ్రీకర్ అన్నారు.రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఇప్పటికే 60శాతం రుణమాఫీ చేసి ఇంకా 40 శాతం రైతులు అలాగే బ్యాంకుల, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రులు ఇంకా రుణమాఫీ పూర్తిగా కాలేదని వారి మాటల్లోనే చెప్పడం జరుగుతోందన్నారు. రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసి,రైతు భరోసాను వెంటనే రైతులకు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో రైతు సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చారి,రైతు సంఘం నాయకులు ముత్తారెడ్డిలను అరెస్టు చేశారు.

దేవరకొండ : రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రజాభవన్ ముట్టడికి కార్యక్రమానికి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను గురువారం ముందస్తు అరెస్టు చేయడం దారుణమని మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ అన్నారు. కాంగ్రెస్ హయంలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా అణిచివేస్తుందన్నారు.సిఎం రేవంత్ రెడ్డి 100శాతం రుణమాఫీ చేస్తాం అని సగం మంది రైతులకు కూడా రుణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడని ఆరోపించారు.రుణమాఫీ కాని రైతులందరూ గురువారం ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి,సుభాష్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లను పోలీసు ముందస్తుగా అరెస్టు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటాం అని పేర్కొన్నారు.



ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

● 23న చలో హైదరాబాద్
● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న స్కీం లనుప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయ, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు . గురువారం నల్గొండ పట్టణంలోని రామగిరి భవనిర్మాణ కార్మిక అడ్డాలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం ఈ నెల23న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ ఫెడరేషన్ నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివొజు సైదాచారి, అద్దంకి నరసింహ, సాగర్ల మల్లయ్య రామచంద్రు వెంకన్న రమావత్ రమేష్ బి వెంకటేశ్వర్లు చింత పద్మ జ్యోతి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

దోమలు పుట్టకుండా జాగ్రత్త వహించాలి

● జిల్లామలేరియా అధికారి దుర్గయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్త వహించాలని జిల్లా మలేరియా అధికారి ఆర్. దుర్గయ్య పేర్కొన్నారు. మండల కేంద్రం లోని మహాత్మా జ్యోతిబా పూలె గురుకుల కళాశాలలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ-దోమల నియంత్రణ-దోమల వల్ల వ్యాపించే వ్యాధుల పై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వ ఉంచొద్దని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మదనాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య సామాజిక ఆరోగ్యసామాజిక ఆరోగ్య అధికారికి బడుగు శ్రీరాములు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి పేదలకు వరం

నవతెలంగాణ-చింతపల్లి



కళ్యాణలక్ష్మి పథకం పేదలకు గొప్ప వరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని 12 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ని ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ,లక్ష 16 వేల రూపాయలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీరాములు తాసిల్దార్ రమాకాంత్ శర్మ ఆర్ఐ సునీత చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం గారు, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాస భాస్కర్, కాసారపు శ్రీను గారు, నర్సింహా ,నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో.. ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేనా?

నేడు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష
హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉమ్మడి జిల్లా మంత్రులు హాజరు

నవతెలంగాణ-దేవరకొండ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దాదాపు 35 మండలాలకు తాగునీరు, 3 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందించే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మూటలుగా మారాయి. శ్రీశైలం ఎడమ గట్టు దోమల పెంట నుంచి ప్రస్తుతం నాగర్ కర్నూలు జిల్లా మన్యవారిపల్లి వద్దకు దాదాపు 43 కిలోమీటర్ల స్వరంగం ద్వారా నీటిని తరలించి దానిని చందంపేట మండలం నక్కల గండి వద్ద 7.25 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న నక్కల గండి ప్రాజెక్టును నింపాలనేది అప్పటి వైఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ ప్రాజెక్టులకు సరైన నిధులు కేటాయించకపోవడం ,సమీక్షలు జరపకపోవడం పనులలో ఆలస్యం జరిగి దశాబ్దాలపైగా కొనసాగుతూనే ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి వద్ద సొరంగం పనులు 2005 ఆగస్టు లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ప్రాజెక్టు పనులకు కావలసిన సరైన నిధులు భూసేకరణ చేయకపోవడం వలన 2010 లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పనులు వాయిదాల మీద వాయిదాలు పడుతూ వచ్చాయి. కానీ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఏ ప్రభుత్వాలు ముందుకు రాలేదు. రూ. 1.925 కోట్ల తో నిర్మాణం పనులు చేపడతామని ఒప్పందం కుదిరినప్పటికీ ప్రభుత్వం నిధులు కేటాయించడంలో ఆలస్యం జరగడంతో నిర్మాణం వ్యయం రూ 3.075 కోట్లకు చేరింది. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు నాలుగు సార్లు గడువు పెంచారు.2023 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని



గుత్తేదారులు అప్పట్లో ప్రభుత్వానికి తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా శ్రీశైలం ఎడమ గట్టు కాలువ తో పాటు నక్కలగండి ప్రాజెక్టు ,డిండి ఎత్తిపోతల పథకం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పెండింగ్ పనులపై నేడు సమీక్ష జరగనుంది. శ్రీశైలం ఎడమ గట్టు టన్నెల్ ప్రాజెక్టు ను శుక్రవారం సందర్శించడానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అచ్చంపేట మండల పరిధిలోని మన్నేవారి పల్లి లోని ప్రాజెక్టును సందర్శించనున్నారు.

కరవు పీడిత నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న దశాబ్దాల కల ఇంకా కలగానే మిగిలిపోయింది. ఆ కలతీరడానికి ఉమ్మడి నల్గొండ రైతంగా ఇంకా ఎదురుచూపుల్లోనే గడుపుతోంది అన్నారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించాల్సిన శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్ట్ పరిస్థితి గత పాలకులు ఒక అడుగు ముందుకు, వంద అడుగులు వెనక్కి అన్న చందంగా తయారయ్యింది.నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉన్నా ఇప్పటికీ అతీగతీ లేకుండా పోయింది.

నల్గొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై నేడు సమీక్ష

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి మరియు త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యపై నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , జిల్లా ఎమ్మెల్యేలు ఎస్ఎల్బీసీ టన్నెల్ అధికారులతో మన్యవారిపల్లి వద్ద సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుల పూర్తి మరియు డిండి ఎత్తిపోతల పథకంపై సమీక్ష జరగనున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

హుజూర్‌నగర్‌లో కలెక్టర్ పర్యటన

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్



మండల పరిధిలోని బూరుగడ్డ నల్లకట్ట చెరువు, కరకాల గూడెంలో తెగిన ఎడమకాలువ కట్టను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం పరిశీలించారు. పట్టణ శివారులోని సీతా రామచంద్రస్వామి దేవస్థానం వద్ద ప్రభుత్వం పూర్తి చేస్తున్న గృహలక్ష్మీ ఇండ్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, కాలువలు తెగటం వల్ల రైతులకు నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఎడమకాలువ కట్టలను పూడ్చివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ తహసీల్దార్ డీఈలు, ఏఈలు, ఇతర ఉన్నత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో యాతవాకిళ్ల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-మఠంపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూడో పోటీల్లో మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంకు చెందిన షేక్ జాన్ రేష్మల కుమారుడు షేక్ ఉమర్ మూడవ స్థానం పొంది ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా గురువారం తల్లిదండ్రులు మా ట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని త్రిపురారం ఆల్ఫా స్కూల్లో తమ కుమారుడు ఏడో తరగతి చదువుతున్నాడన్నారు. జూడో పోటీలో తృతీయ బహుమతి సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసి, తమ కుమారునికి నైపుణ్యం నేర్పి పోటీలకు పంపిన స్కూల్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు ఓదార్పు ఏది ?

- కోదాడలో వరదల వేళ కానరాని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి
- భారీ మెజారిటీ ఇచ్చినా.. ప్రజలను పట్టించుకోని వైనం
- ఎంపీ తీరుపై సర్వత్రా విమర్శలు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలో ఆగష్టు 31న ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక వర్ష పాతం నమోదు అయ్యి కోదాడ నియోజకవర్గం అంతా అతలాకుతలం అయ్యింది. వరదల రూపంలో కోదాడను ముంచెత్తి వేసింది. నియోజకవర్గంలో ఇటు కోదాడ మున్సిపాలిటీ అటు ఆరు మండలాల్లో ఉన్న కొన్ని గ్రామాల్లో వరద నీరు చేరి, కొన్ని గ్రామాల సైతం, మునిగిపోయి ప్రజలంతా నిరాశ్రులయిన సంగతి అందరికీ తెలిసిందే, అంతే కాకుండా చెరువులు, కాలువలు గండ్లు పడి, కొన్ని వేల ఎకరాలలో రైతులకు పంట నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు స్వచ్ఛంద సేవ సంస్థలు మరియు కేంద్ర బృందం కోదాడకు చేరుకొని, కోదాడ పట్టణం తోపాటు వివిధ గ్రామాలను పరిశీలించి, ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను సైతం అందించి ఓదార్పు నివ్వడం జరిగింది. ఇంత జరుగుతున్నా.. నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి



మాత్రం కోదాడకు తనకు ఎటువంటి సంబంధం లేదు అనే చందంగా వ్యవహరిస్తూ.. ఇటు వరద బాధితులను అటు నష్ట పోయిన రైతులను, కనీసం చూడడానికి కూడా రాలేదని కోదాడ నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కోదాడ నుంచి 90 వేలకు పైగా మెజార్టీ ఇచ్చి, దేశంలోనే మూడో స్థానంలో నిలబెట్టిన కోదాడ ప్రజలను గాలికి వదిలి వేశారంటూ.. కోదాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ పట్టణంలో వరదల్లో ఇద్దరు చనిపోయినా కానీ వారి కుటుంబాలను కూడా పరామర్శించకుండ ఉండడం పట్ల కోదాడ ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. సాగర్ ఎడమ కాలువకు కొన్ని చోట్ల గండ్లు పడిన కానీ, అలాగే వివిధ గ్రామాల్లో ప్రజలు నిరాశ్రయులైన కాని, నిమ్మకు నీరతనట్టుగా వ్యవహరించడం పట్ల కోదాడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం మాత్రమే కోదాడ ప్రజలు గుర్తుకు వస్తారా అంటూ.. వరదలతో కోదాడ కన్నీరు మున్నీరు అవుతున్న కానీ, ప్రజల సమస్యలు మాత్రం పట్టవా అంటూ నిట్టూర్పు వెళ్లగక్కుతున్నారు. ఇక నైనా కోదాడ నియోజకవర్గంలో ఉన్న వరద బాధితులను పరామర్శించి, యుద్ధ ప్రాతిపదికన ఎంపీ నిధులను కూడా విడుదల చేసి కోదాడ ప్రజలను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

జమిలీ ఎన్నికల విధానం సరైనది కాదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉందన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయని పేర్కొన్నారు. హిమాచల్‌ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.

ఓటర్ లిస్ట్ సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఓటర్ లిస్ట్ సవరణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరుగుతున్న ఓటర్ ఇంటింటి సర్వేను గూర్చి ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు, మార్పులు చేర్పుల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కాగా మండలంలో ఇప్పటివరకు 166 మంది మరణించిన వారిని గుర్తించి, పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన రిపోర్టు ప్రకారం మరణించిన వారి పేర్లను ఓటర్ లిస్టు నుండి తొలగించినట్లు కలెక్టర్ కు అధికారులు తెలిపారు. అనంతరం ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యాలయ సిబ్బంది వివరాలు, విధుల గురించి అడిగి తెలుసుకొని, హాజరు పట్టికను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్, ఏఆర్ఐ అజీజ్ ఉన్నిసా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారి సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న హమాలి సమస్యలపై గురువారం సర్వే నిర్వహించి ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సాధించుకున్న చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికులు హక్కులను హరిస్తుందన్నారు. తక్షణమే మోదీ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు అందించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ సహాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు సుజిత్, మోహన్, తరుణ్, రంజిత్, వెంకన్న, ఉపేందర్, ఇతర రంగాల కార్మికులు, పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలియచేయాలి

- ఎంపీడీఓ జంజనాల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఓటర్ జాబితాముసాయిదాపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలియ చేయాలని ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వరరావు వివిధ పార్టీల మండల అధ్యక్షులతో గురువారం నిర్వహించిన సమావేశంలో అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, మండల స్థాయిలో అన్ని పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రచురించిన జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వ తేదీ శనివారంలోగా తెలియచేయాలని, స్వీకరించిన అభ్యంతరాలను 26 లోగా పరిష్కరించి, 28న తుది ఓటరు జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు, బిఎస్పి మండల అధ్యక్షుడు భీంపంగి నాగరాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జనసమితి మండల అధ్యక్షుడు బచ్చలకూరి గోపి, బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, తహసిల్దార్ లాలునాయక్, ఎంపిఓ సంజీవ, పాల్గొన్నారు.

మార్పు వచ్చే .. కరెంటు పోతుండే

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-నూతనకల్



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనలో ప్రభుత్వం మారాలని మార్పుతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరెంటు పోతుండే అని రైతులు ప్రజలు బాధపడుతున్నారని తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులుసు లింగమల్లయ్య ఇటీవల విద్యుద్ఘాతానికి గురికావడంతో ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఒక్క సెకండ్ కూడా కరెంటు పోవడం లేదని అసెంబ్లీలో, బహిరంగ సభలో చెబుతుంటే గ్రామాలకు వచ్చేసరికి రోజుకు ఐదుసార్లు కరెంటు పోవడం బాధాకరమని అన్నారు. ప్రజలు కోరుకున్నది ఇలాంటి మార్పునా అని ప్రశ్నించారు.సమగ్రాభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదనుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకోవడం పట్ల వారికి వారే క్షమాపణ చెప్పుకు ంటున్నారన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు బత్తుల రామచంద్ర సతీమణి కిడ్నీ వ్యాధితో బాధపడుతుంటే పరా మర్శించారు. అంతకుముందు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లుకు కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, సర్పంచుల పూర్వం మండల మాజీ అధ్యక్షుడు సూడి లింగారెడ్డి ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ మాజీ సర్పంచ్ లు కొంపల్లి రాంరెడ్డి, కొచ్చర్ల బాబు యువజన ప్రధాన కార్యదర్శి కనకటి మహేష్ గౌడ్, నాయకులు రేస్ వెంకటేశ్వర్లు రామసాని వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గుగులోతు నర్సింగ్ నాయక్ బత్తుల విద్యాసాగర్, విజయ్ పంతం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షునిగా శ్రీధర్ నాయుడు

నవతెలంగాణ-సూర్యాపేట



పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికలు గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా పంతిని శ్రీధర్ నాయుడు(సీనియర్ అసిస్టెంట్ మండల ప్రజా పరిషత్ చివ్వెంల) అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎం శ్రీనివాసరావు (జూనియర్ అసిస్టెంట్ ఎంపీపీ చిలుకూరు), జనరల్ సెక్రటరీగా కె.రణధీర్ రెడ్డి (ఎంపీపీ తుంగతుర్తి)లు ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణ రెడ్డి జిల్లా ఎన్నిక ఏకగ్రీవంగా జరిపించేందుకు ప్రయత్నించగా రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో రెండు వర్గాల నాయకులు ఎన్నికకు వెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి 6:30 సమయంలో జిల్లా ఎన్నికల అధికారి మేళ్లచెరువు మండల పరిషత్ ఆఫీసర్ (ఎం పి ఓ) తిరునగరు గోపి ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం పంతిణి శ్రీధర్ నాయుడు, భాస్కర్, జనరల్ సెక్రటరీ పదవి కోసం నారాయణరెడ్డి, రణధీర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా దినేష్, ఎం శ్రీనివాసరావులు బరిలో నిలిచారు. అనంతరం నిర్వహించిన ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా పంతిని శ్రీధర్ నాయుడు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎం శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా కె రణధీర్ రెడ్డి లు గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. మిగిలిన వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జెసిసి మెంబర్స్, ట్రెజరర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

నూతన కమిటీ ఇదే..

జిల్లా అధ్యక్షులుగా పంతిణి శ్రీధర్ నాయుడు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా కే రణధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండి యాసిన్, పి దశరథ, పి శ్రీకాంత్, ఏ పెదకోటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీగా రామచంద్రారెడ్డి, జె.వెంకటేశ్వర్లు, ఏ ఇందిరమ్మ, నవీన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎండి హసన్ అలీ, కే. రామకృష్ణ, ఎన్. పిచ్చయ్య, జి. దిలీప్, జెసిసి మెంబర్‌గా ఎస్కే. మోయినుద్దీన్, కోశాధికారిగా కె. నాగాంజనేయులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్‌గా బి భద్రయ్య, జి వరుణ్ కుమార్, జి.ప్రసాద్, విజయ కుమారి లు ఎంపికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా ఎంపికైన పంతిణి శ్రీధర్ నాయుడు, ఇతర కార్యవర్గ సభ్యులను పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు పూలమాలలు, సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్టీస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతన బాడీ పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రమౌళి, అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్ నాగరాజు నల్గొండ జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి సీనియర్ నాయకులు ఎండి ఫసియుద్దీన్, తోట రమేష్ వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

అపెక్స్ కౌన్సిల్ జిల్లా ఇన్‌చార్జిగా కిషోర్

నవతెలంగాణ-సూర్యాపేట



మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్ ను నియమిస్తూ కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తం రావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. కాగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు బండి సంజయ్, అధ్యక్షులు గవర్నమెంట్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ల ఆదేశానుసారం సూర్యాపేటకు చెందిన పుట్ట కిషోర్ ను మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని మాజీ మంత్రి జోగు రామన్న, కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తం రావు, ఫార్మర్ టి పి ఎస్ సి సభ్యులు విటల్, మాజీ జల వనరుల కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్, మీసాల చంద్రయ్య చేతుల మీదుగా అందుకున్న ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు.నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పుట్ట కిషోర్ నియామకం పట్ల జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓటర్ జాబితాపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం ఓటర్ జాబితాపై ఎంపీడీవో రామచంద్రరావు అధ్యక్షతన అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి మరోవార్డులో ఉన్నప్పుడు అతనిని కూడా కుటుంబం ఉన్నవార్డులో చేర్చడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. కొంతమంది బిఎల్వోలు పనిచేయడం లేదని గతంలో జరిగిన ఎన్నికలకు ఓటర్ స్లిప్పులు కూడా పంచ లేదని తెలిపారు. దీనికి అధికారులు మాట్లాడుతూ కొంతమంది ఇంటి నెంబర్ సరిగా వేయకపోవడంతో వారి ఓట్లు జంబ్లింగ్‌లో మరో వార్డ్‌కి చేరుతాయి అన్నారు. ఓట్లు పబ్లిష్ చేసిన తరువాత మార్చడానికి వీలు లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, నాయకులు రేవూరి వెంకటాచారి, తొండపు సతీష్, టిడిపి నాయకులు ఉప్పగండ్ల శ్రీను, జనసేన పార్టీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్లు నవీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపు మేరకు ఛలో ప్రజాభవన్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ మాట్లాడారు. మళ్లీ కెసిఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ముందు రోజుల్లో కాంగ్రెస్‌కు పుట్టగతులు కూడా ఉండవని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒగ్గు గోపి, గూడపూరి రవికుమార్, తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ గ్రామంలో ఎవరు మరణించినా.. ఎవరి ఆడపిల్ల వివాహం జరిగినా రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేస్తానని గతంలో తెలిపారు. ఈ మేరకు గురువారం అదే గ్రామానికి చెందిన మేకల రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.పది వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాచేపల్లి సుధాకర్, నల్లపు శ్రీను, నాగభూషణం, ఏసురాజు దుర్గయ్య, రవి, జానకిరాములు, బాధిత కుటుంబ సభ్యులు సైదులు, సక్కమ్మ, వీరయ్య పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి కలిసి పోరాడుదాం

నవతెలంగాణ-కోదాడటౌన్

స్థానిక లాల్‌బంగ్లాలో భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద కార్మికుల సమస్యలపై జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి వి. నరసింహారావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం దేశంలో, రాష్ట్రంలో అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ధర్నాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, ఉదయగిరి,దాసరి వెంకటేశ్వర్లు, కామల్లరవి, మైసయ్య, వీరబాబు, నరసింహారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

8వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట, మండల విద్యాధికారి ఎన్ రవి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టిపియుఎస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అందించిన స్టడీ మెటీరియల్ ను ఆయన ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులకు తొమ్మిది, పది తరగతులు మరియు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం రూ.12 వేల కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా స్టడీ మెటీరియల్ దాత సంధ్యారాణిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రిష్ణప్రసాద్, రాములు, రఫియా, భిక్షం, వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ అలి, పద్మ, పవిత్ర, రాజ్యలక్ష్మి, క్రిష్ణయ్య, ఆనంద భాస్కర్, రవికుమార్, మనోహర్, హన్మంతు, శ్రీధర్, సుదర్శన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లానికి దోహదం

నవతెలంగాణ-మోతే

క్రీడలు మానసికోల్లాసానికి, శారీర దృఢత్వానికి దోహదపడ్తాయని మండల విద్యాధికారి కే.గోపాల్ రావు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తారీకున మామిండ్లగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ క్రీడల్లో 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల బాలబాలికలు పాల్గొనేటట్లు ప్రధాన ఉపాధ్యాయులు చర్య చేపట్టాలని కోరారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రేణుక నాగేశ్వరరావు కోటి మల్లేశ్వరి నాగమణి పాల్గొన్నారు.

నత్త నడకన హైవే నిర్మాణ పనులు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



హైవే అధికారుల నిర్లక్ష్యం మూలంగా తొర్రూరు తిరుమలగిరి హైవే నిర్మాణ పనులు నత్త నడకన సాగుతుండడంతో ప్రజలు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారంతో వలిగొండ తొర్రూరు హైవే ను మంజూరు చేయగా నిర్మాణ పనులను సుమారు ఆరు నెలలు దాటిన నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా నత్తనడకన నడుస్తుండడంతో దూర ప్రాంతాలను వచ్చే వాహనదారులు తమ ప్రయాణంలో ఆటంకం కలిగి ఇబ్బంది పడుతున్నారు. అలాగే తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద తొర్రూర్ , మోత్కూర్ రోడ్డు సమీపంలో హైవే నిర్మాణం కోసం మురుగునీటి కాలువలు నిర్మించడం కోసం తీసిన కాలువ పనులు సంబంధిత కాంట్రాక్టర్ సకాలంలో చేయకపోవడం వల్ల రోడ్లమీద మురుగు నీరు ఏరులై పారడంతోఇంటి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీటి కాలువ కోసం సంబంధిత కాంట్రాక్టర్ తవ్వకాలు చేపట్టి మోరి నిర్మాణం చేయకపోవడంతో వీధులు, ఇండ్ల నుండి వచ్చే నీరంతా ఇళ్ల ముందు నిలవడం మూలంగా రోగాల బారిన పడే అవకాశం ఉందని పలువురు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు విచారణ జరిపి మురుగు నీటి కోసం తీసిన కాల్వపనులను సత్వరమే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్డు నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో వచ్చిపోయే వాహనాలతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పనులను వేగమతం చేయాలని కోరుతున్నారు.

ఫోక్సో చట్టం పై విద్యార్థినులకు అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థినీలు జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి ఫర్హీన కౌసర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చట్టాలపై అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశంలో మహిళలు బాలికలపై జరుగుతున్న లైంగికదాడులు, రక్షణకు భారత రాజ్యాంగం అనేక హక్కులు చట్టాలు ఏర్పరిచి రక్షణ కల్పించిందన్నారు.ప్రతి విద్యార్థిని విద్యార్థి దశ నుండే మహిళలకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకు న్నట్లయితే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మహిళలు, బాలికలు తాము ఉన్న ప్రాంతంలో ఇబ్బందులు ఎదురైతే 100 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలు ఏమున్నాయని అడుగుడంతో పాటుభోజనం, తాగునీరు,డ్రైనేజీ,కరెంటు,సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. త్వరలో తాను మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి పి శ్రీలత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సత్యనారాయణ, ఎస్సై ఏడుకొండలు, సీనియర్ న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, కారింగుల వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, మల్లెపాక రవికుమార్, నాగరాజు, మహేష్, రాజు కోర్టు పర్యవేక్షకుడు శ్రీనివాస్, బెంచి క్లర్క్ అంజయ్యవంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పై అభ్యంతరాలు తెలపండి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

గ్రామపంచాయతీ సాధారణ ఓటర్ల లిస్టు ముసాయిదా పై అభ్యంతరాలను 21వ తేదీలోగా తెలపాలని ఎంపీడీవో హసిం అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రదర్శన పై అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ లిస్ట్ ప్రదర్శించడం జరిగిందని అట్టి ఓటర్ లిస్ట్ లపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వరకు గ్రామ కార్యదర్శులకు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వినోద్ కుమార్ ,ఎంపీ ఓ రాజేష్, రాజకీయ పార్టీల నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు ప్రజలను చైతన్యపరచాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెలి నర్సిరెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌను

సమ సమాజ స్థాపన కోసం వార్తా కథనాలతో ప్రజలను చైతన్య పరచాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెలి నర్సిరెడ్డి అన్నారు. ఎస్ఎల్‌పి సంస్థ రాష్ట్రస్థాయిలో అందించే కళాకార్ సేవారత్న పురస్కారానికి ఇటీవల ఎంపికైన ఆలేరు నవతెలంగాణ తెలుగు దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్, సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాన్ని నమ్ముకుని జర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి ప్రక్షాళ నిలుస్తూ వారి హక్కుల సాధన కొరకు కృషి చేస్తానన్నారు.

నూతన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-బొమ్మలరామరం



బొమ్మలరామారం నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బుగ్గ శ్రీశైలంను గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం మండలంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గూదె బాలనర్సయ్య, మాజీ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, కొండోజు ఆంజనేయులు,ముదిగొండ శ్రీనివాస్,మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి వెంకటేష్ , దిరావత్ బెద్య నాయక్ ,మైలారం నరసింహ, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట

- రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర ఆలోచన
- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మోత్కూర్



రైతులకు పెద్దపీట వేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో రైతు సేవ సహకార సంఘంలో నూతన కాంప్లెక్స్ గోదాం భవనాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు బ్యాంకులు చేయూత ఇవ్వాలని అన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతులకు సేవ చేసే విధంగా మంత్రుల సహాయంతో ప్రతి బ్యాంకును అభివృద్ధి వైపు తీసుకెళ్తామని అన్నారు. బ్యాంకులు అనేవి ప్రతి రైతుకు అండగా ఉండాలని, రైతులు బ్యాంకును సకాలంలో వాడుకోవాలని, కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినిరంతరం రైతుల సంక్షేమం కొరకు ఆలోచించే వ్యక్తిత్వం అయినదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. ఏ ఆశయంతో ఈ బ్యాంకు నిర్మాణం చేశారో ఆ సంక్షేమం దిశగా బ్యాంకు వ్యవస్థ నడవాలని అన్నారు. అతి త్వరలోనే బునాదిగాని కాల్వ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. మోత్కూర్ బిక్కేరు వాగుపై కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిండు సభలో మోత్కూర్ కు బస్సు డిపో, డిగ్రీ కళాశాల కావాలని విజ్ఞప్తి చేస్తానని అన్నారు. బుధవారం రైతులకు ఎస్సారెస్పీ కాల్వద్వారా రైతులకు నీళ్లు అందించామని, అతి త్వరలోనే మోత్కూర్ కు 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని, అన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ ను, సింగిల్ విండో బ్యాంకుకు కోటి, రూపాయలు మంజూరు చేయాలని,అడ్డగూడూరు సింగిల్ విండోకు కోటిన్నర మంజూరు చేయాలని కోరారు.దీంతో చైర్మన్ మాట్లాడుతూ మోత్కూరుకు కోటి రూపాయలు, అడ్డగూడూరుకు కోటిన్నర రూపాయలు సాంక్షన్ చేస్తున్నట్టు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు మున్సిపల్ చైర్ పర్సన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జెమిలి ఎన్నికల విధానం సరైంది కాదు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని, ఈ విధానం సరైంది కాదని, దీనిని అందరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనివల్ల ఐదు సంవత్సరాలు పరిపాలించవలసిన ప్రభుత్వాలు రెండూ లేదా మూడు సంవత్సరాలు మాత్రమే అవసరమైతే ఒక సంవత్సరం మాత్రమే పదవీకాలంలో ఉంటాయన్నారు. జెమిలి ఎన్నికల విధానం ద్వారా ఆర్టికల్ 83, ఆర్టికల్ 172ను సవరించాల్సిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగంలోని మార్పులకు బీజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని వారు అన్నారు. గత సంవత్సరం 10 రాష్ట్రాలకు ఎన్నికలు జరిగినా మళ్లీ 2020 8 సంవత్సరంలో ఎన్నికలు జరపవలసిన అవసరం వస్తుందని, అప్పుడు ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం అంతకంటే తక్కువ సమయ కాలమే అధికారంలో ఉంటాయన్నారు. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, కర్నాటక, త్రిపుర, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చతిస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ పరిస్థితి ఉంటుందని వారు సూచించారు. జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని దానిలో భాగంగానే జమిలి ఎన్నికల విధానం అన్నారు. పేరుతో పాటు సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, జల్లెల పెంటయ్య, ఎండి పాషా, బండారు నరసింహ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మద్దెపురం రాజు, ఎంఏ ఇక్బాల్, బూరుగు కృష్ణారెడ్డి, ఎం యాదయ్య, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్ పాల్గొన్నారు.



కళ్లెం రాధమ్మ పార్థీవ దేహానికి నివాళులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కళ్లెం జహంగీర్ తల్లి కళ్లెం రాధమ్మ స్వర్గస్తులైనారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, పరామర్శించి, కళ్లెం రాధమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధక్షులు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు సత్య ప్రకాష్, యాకుబ్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బొమ్మలరామరం

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. దవాఖానలో పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను, మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన చోట ఇంటింటి జర సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి ఉన్నారు.

ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



గురువారం భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జలీల్ పుర మజీద్ నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా కుమ్మరివాడ, నల్గొండ రోడ్డు మీదుగా మతపరమైన గీతాలపన మరియు జెండాలతో జలీల్ పురా మసీదు వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవాళికి శాంతి సందేశానిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కాజాం అహ్మద్, గప్పర్ చౌదరి, ముస్తఫా ఖాద్రి, అమీరుద్దీన్, షకీల్, అజీముద్దీన్, సలహా ఉద్దీన్, వాలిబాబా, సుజావుదిన్, రహీముద్దీన్, సాథక్ అలి పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలి

- ఆరోగ్య మిత్ర సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలని, జీఓ 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన సమ్మెలో భాగంగా జిల్లా ఆరోగ్య మిత్రుల సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ 2007 సంవత్సరం నుండి నేటికి గత 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలు ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందిస్తూ సేవలు చేస్తున్నారనీ కానీ నేటికి వారి వేతనం 13 వేలు దాటలేదని అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టు పద్దతిలో జీఓ 60 ప్రకారం కనీసవేతనం 22,750 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనీ ఆరోగ్య డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెకు ప్రజలు, ప్రజా సంఘాలు మద్దత్తు ఇవ్వాలని, సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె కార్యక్రమంలో ఆరోగ్య మిత్రల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీసాల మహేష్ , మొగులుగానీ కాటమయ్య , కోశాధికారి సబిత యూనియన్ జిల్లా నాయకులు మహేందర్, బాలయ్య, సుమ, ఇందిరమ్మ, జ్యోతి, శ్రీను ,జ్యోతి ,శారద ,జ్యోతిలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాలపై అవగాహనా సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ నిధులు, విధులు, ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన అంశాల గురించి, రాజకీయ అంశాలు దిశ నిర్దేశం చేశారు.ఆలేరు మండలంలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం లో తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులే దేశానికి దిక్సూచి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

సమాజ మార్పు కోసం నిరంతరం పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని ఈ దేశానికి కమ్యూనిస్టులే దిక్సూచి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వేముల సైదులు అధ్యక్షతన సీపీఐ(ఎం) గ్రామ శాఖ 6వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశ, రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టిస్తూ నీతి నిజాయితీ లేకుండా నాయకులు వ్యవహరిస్తున్నారని, ధన రాజకీయాల తీరు అంతమొందించడంలో దేశంలోనే కమ్యూనిస్టులు దిక్సూచిగా ఉన్నారని ఆయన తెలిపారు. కక్కిరేణి గ్రామంకు రావాలంటే నలు దిక్కుల నుండి రోడ్లు ఉన్నప్పటికీ ప్రయాణానికి యోగ్యంగా లేకుండా ఉన్నాయని, గుంతలు ఏర్పడి ఉండడంవల్ల వాహనదారులు అనేకసార్లు ప్రమాదాల గురై గాయపడ్డారని ఆయన తెలిపారు. బీటీ రోడ్డు వెయ్యాలని, చిట్యాల, రామన్నపేట నుండి కనీసం ఉదయం సాయంత్రం ఒక్క బస్సు అన్న వేయాలనే డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై గ్రామీణ ప్రజలను ఏకం చేసి పాదయాత్ర చేసి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గన్నబోయిన విజయభాస్కర్, వల్లమల్ల నరసింహ, రాములు, కృష్ణ, మహేందర్, శివ, బాలకృష్ణ, మర్రి అండాలు, పూలమ్మ కావ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ, ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యురాలు గట్టు సైదమ్మ అనారోగ్యానికి గురి కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ గురువారం గ్రామానికి వెళ్లి ఆమెను పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల సతీష్, మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల రమేష్, కోయగూర శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు నరేందర్, బాలు, క్రాంతి, ముత్యగిరి, సాయి కృష్ణ, రాహుల్, వినయ్, మహేష్, సాయి, నరేష్, దక్షితరావు, ప్రసాద్, మహేష్, పరశురాం పాల్గొన్నారు.

ఒకేదేశం ఒకే ఎన్నికపై వాస్తవాలు తెలియజేయాలి

- పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఒకేదేశం ఒకే ఎన్నికపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రామ్‌నాథ్ కోవింద్ రిపోర్ట్‌లో వాస్తవాలు లేవని, ఆ కమిటీ దేశంలో ఎవరిని కలిసి మాట్లాడారని ఎక్కడ మీటింగ్ పెట్టారు అనేది క్లారిటీ లేదన్నారు. జమిలి ఎన్నికలు పెట్టాల్సివస్తే 18 సవరణలు చేయాల్సి వస్తదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 4 రాష్ట్రాలలో ఒకే సారి ఎన్నికలు జరుపలేఖ పోతున్నారని, దేశంఅంత ఒకేసారి ఎలా సాధ్యం అవుతుందని, బీజేపీ నాయకులు ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నారు 2/3ఆమోదం తెలుపలి లోక్‌సభలో 362 ఎంపీల మద్దతు, రాజ్యసభ లో 164 ఎంపీ ల మద్దతుకావాలి, 14 రాష్ట్రాలు సపోర్ట్ చేయాలని చెప్పారు. బీజేపీ నాయకులు ప్రజల దృష్టి మళ్లించడానికి ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ఒకే సారి ఎందుకు నిర్వహించ లేదని ప్రశ్నించారు. ప్రపంచంలో 194 దేశాలున్నాయని, కేవలం 10దేశాల్లోనే జమిలి ఎన్నికలు నడుస్తున్నాయని తెలియజేశారు. లోక్‌సభ పదవీకాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 83, అసెంబ్లీల పదవీకాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 172లో.. మూడేసి సెక్షన్లను ప్రధానంగా సవరించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్, టిపిసిసి మీడియా కోఆర్డినేటర్లు శ్రీకాంత్ యాదవ్, వచన్ కుమార్, స్పోక్ పర్సన్ సంధ్య, టీపీసీసీ నాయకులు వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎల్వోసీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



అత్యవసర చికిత్స నిమిత్తం హన్మాపురం గ్రామానికి చెందిన కమ్మ ఉమ పేరున రూ.2.5 లక్షల చెక్కు, మాటూరి నర్సింహాకు రూ.1.25లక్షల చెక్కులను భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి క్యాంప్ ఆఫీస్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేష్ యాదవ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర లింగారెడ్డి, బిచ్చాల మైసయ్యలు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల బీబీనగర్‌లో హిస్టరీ సబ్జెక్టు గెస్ట్ లెక్చరర్ పోస్ట్‌కు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.నిరూప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 23న తమ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలకు హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పిజీలో 50శాతం మార్కులు ఉండాలని నెట్, సెట్ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక చేయనునట్లు తెలియజేశారు.

లైంగికదాడి నిందితున్ని కఠినంగా శిక్షించాలి

- బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందించాలి
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురూపంగా ప్రకాష్, వనం ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం చందుపట్ల గ్రామములో ఇటీవల మానసిక వికలాంగురాలిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి మధ్యాహ్న సమయములో లైంగిక దాడికి పాల్పడడం జరిగిందని, ఈ దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురూపంగా ప్రకాష్ వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతనిపై వికలాంగుల పరిరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చెయ్యాలని, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందివ్వాలని, లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఐక్యం చేసి న్యాయం జరిగేవరకు పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత మాట్లాడుతూ మహిళా వికలాంగుల పై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని,లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, భువనగిరి మండల నాయకులు శ్రీహరి, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూరు



పాత బస్టాండ్ నుండి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. వారి వెంటమున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, లక్ష్మీనరసింహారెడ్డి, కమిషనర్ బి శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మోత్కూర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, ఆదేశానుసారం రుణమాఫీ కానీ రైతుల పిలుపు చలో ప్రగతి భవన్ ముట్టడి కోసం బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులను గురువారం మోత్కూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శీను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సోమల్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనందాస్ విద్యాసాగర్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, చుక్క అశోక్, కురెళ్ల రమేష్, నర్సిరెడ్డి ఉన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బొమ్మలరామరం



గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో రోజువారి పనులు నిర్వహించలేకపోతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజా త్రివిక్రమ్‌కు మండల కార్యదర్శులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక, రోజువారి ఖర్చులు,నిర్వహించలేకపోతున్నామని అన్నారు. పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉండడంతో కేంద్రం,రాష్ట్రం ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నామని,గత తొమ్మిది నెలల నుండి నిధులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని తెలిపారు. మన రాష్ట్రంలో ఏ ఉద్యోగం కూడా తన జీతం డబ్బులతో తన ఇంటికి తన కుటుంబానికి మాత్రమే ఖర్చుచేసుకుంటారని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఒక్క పంచాయతీ కార్యదర్శులు మాత్రం తమ తమ జీతాలు నుండి ఖర్చు చేయవలసి వస్తుందని ఆ విధంగా వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితిని గమనించి తమకు న్యాయం చేసి పై అధికారులకు తెలుపాలని కోరారు.

క్రీడా కారులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజాపరిషత్ క్రీడ మైదానంలో 14, 17 బాల బాలికలకు క్రీడా దుస్తులని, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గాడసంతల మధు సుధన్, మదని జోసప్, భాస్కర్, సందీప్, శివ, రాము, శేఖర్, బిఆర్ఎస్ సభ్యులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

జనగామ జిల్లా మున్నూరు కాపు కోఆర్డినేటర్‌గా పోరెడ్డి శ్రీనివాసు నియామకం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ పటేల్‌కి, జనగామ జిల్లా మున్నూరు కాపు సంఘం కోఆర్డినేటర్ గా గురువారం నియామకమయ్యారు.ఈ మేరకు మున్నూరు కాపు సంఘం అపెక్స్ రాష్ట్ర కన్వీనర్, సర్దార్ పుట్టం పురుషోత్తమరావు పటేల్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి శ్రీనివాసుని కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు, అదిలాబాద్ మాజీ శాసనసభ్యులు జోగు రామన్న, రాష్ట్ర నాయకులు వి ప్రకాష్ , విట్టల్ మీసాల చెంద్రయ్య, ఆర్ వి మహేందర్ గుజ్జ రమేష్, కడారు రమేష్, తోట సత్యం, వేల్పుల శ్రీనివాస్, పర్వతం సతీష్, విస్ణు , జగతి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఇటీవల నియమితులైన రాజపేట మండలం చెందిన రాజపేట మండలకి చెందిన సిలివేరు బాలరాజుగౌడ్, మదోవత్ విఠల్ నాయక్‌లను కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగేపెంటయ్యగౌడ్ రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్‌లు వారిని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామశాఖ అధ్యక్షుడు బింగిరమేష్ ,గౌర బక్కయ్య ,పాండవుల బస్వాయ్య గౌడ్, బల్లమహేష్, గోలి కిరణ్ పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మార్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన1995బి96 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు అదే గ్రామానికి చెందిన గంజి మురళి గుండెపోటుతో మరణించగా.. విషయాన్ని తెలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు రూ.80 వేలను మురళీ భార్యకి గురువారం అందజేశారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, పాండాల శేఖర్ గౌడ్, పక్కీరు శశిధర్ రెడ్డి, ప్యారారం రాములు, సిలువేరు శ్రీనివాస్, బండ శ్రీశైలం, కోకలకొండ గణేష్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో స్వచ్ఛత హి సేవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఏటీఎం డా. రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలల స్వప్నమైన వికసిత భారత సాధనకు స్వచ్ఛ భారతమే ముఖ్య సోపానమని అభిప్రాయపడ్డారు. రామగిరి లోని సంస్థ జిల్లా కార్యాలయం నుండి ఉద్యోగులు క్లాక్ టవర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు కె ఎస్ కె ప్రసాద్, రఘుపతి, బిల్ల శ్రీనివాసరావు, కె కె షా, జయ కుమార్, పట్నాయక్, సుకుమార్, సెక్షన్ ఉద్యోగులు సతీష్ రెడ్డి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుక్రవారం నాటికి స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలి



- బరువు లేమీతో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలి
- ఇకపై అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలో విద్యార్థులకు వచ్చే శుక్రవారం స్క్రీనింగ్ పరీక్షలను పూర్తిచేయాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోషణ అభియాన్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ సూపర్వైజర్లు, సీడీపీఓలు, అంగన్ వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీడీపీఓలు, వైద్యాధికారులు ఆర్‌బిఎస్ కే కింద అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని అన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలు, వయసుకు తగ్గ బరువు లేమితో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని, అనంతరం వారికి సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఈ విషయంలో తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

24 గంటల ప్రసవాలకు ఏర్పాట్లు...

జిల్లాలోని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జున సాగర్ ప్రభుత్వాసుపత్రుల లో 24 గంటలు ప్రసవాలు జరిగే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అందువలన అంగన్వాడీ టీచర్లు ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీలు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు అయ్యేలా చూడాలని, దీనివల్ల ఆపరేషన్లు జరిగే సంఖ్య తగ్గుతుందని తెలిపారు.

సమయపాలన తప్పనిసరి...

అంగన్వాడీ టీచర్లు ప్రత్యేకించి పని విభజనను చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం కేంద్రాలు పని చేయాలని,ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు నూటికి నూరు శాతం నడపాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లల హాజరు తప్పనిసరిగా 90 శాతం ఉండాలని, ప్రభుత్వం అనుమతించిన ఆమోదించిన సిలబస్ ను తప్పకుండా పిల్లలకు బోధించాలని, నెలవారీగా చేసే కార్యక్రమాలపై షెడ్యూల్ ను రూపొందించాలని ఇకపై గ్రామపంచాయతీ తనిఖీ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలను సైతం తనిఖీ చేస్తామని చెప్పారు. మరుగుదొడ్లు లేని 240 అంగన్వాడి కేంద్రాలలో రానున్న 15 రోజుల్లో నిర్మించాలని డిపిఓ ను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు నిర్వహించే బి ఎల్ ఓ విధులు, తదిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పోషణ అభియాన్ పై రూపొందించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ ఇన్చార్జి అధికారి రాజ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిపిఓ మురళి, మెప్మా పీడీ కరుణాకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



పిల్లలు విద్యతో పాటు విలువలు నేర్వాలి
కలెక్టర్ నారాయణ రెడ్డి

పిల్లలకు విద్యతోపాటు, విలువలను నేర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు.గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డివిఎం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలకు విద్యాబుద్ధులు ఇవ్వాలని ఆస్తులు కాదని, దానిని పరిపూర్తి చేసేది ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ రంగంలో అనేక సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించుకుంటూ ఉన్న వనరులతో మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పూర్తి కట్టుదిట్టంగా నిర్వహిస్తామని ఆ విధంగా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-దేవరకొండ



మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని 15వ వార్డు పటాన్ వాడలో వృద్ధా ఆశ్రమం వద్ద రూ. 3.50 లక్షల ఎం జి ఎఫ్ నిధులతో నిర్మించనున్న వరద నీటి కాలువ ప్రహరీ గోడ నిర్మాణ పనుల శంకుస్థాపన చేశారు . అనంతరం మున్సిపల్ కార్మికులు ,పార్టీ శ్రేణులతో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. 11వ వార్డు కరుణా నగర్ లో రూ .5 లక్షలతో ఎం జి ఎఫ్ నిధులతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు . 7 వవార్డు ఎల్‌ఐసి కాలనీలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ విస్తీర్ణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఏఈ రాజు , పున్న వేంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, సుజీత్, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీసీ నాయకుల సమావేశానికి హాజరైన బిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదు తెలంగాణ భవన్లో బీసీ నాయకుల సమావేశం నిర్వహించగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీసీ అనగారిన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల్లో పెద్దపీటవేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో విఫలమయ్యారన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ శాసనసభ్యులు, బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ సిబ్బందికి వెంటనే వేతనాలు పెంచాలి



- నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం లో హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా నిర్వహించ బడుతున్న ఆరోగ్య శ్రీ పథకం ప్రభుత్వ , ప్రయివేటు హాస్పిటల్ లలో ఆరోగ్య మిత్ర గా పని చేస్తున్న సిబ్బందికి వెంటనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆరోగ్యశ్రీ సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా 900 మంది సిబ్బంది వివిధ కేటగిరీలలో జిల్లా మేనేజర్, టీమ్ లీడర్, ఆఫిస్ అసోసియేట్ ఆరోగ్య మిత్రలుగా 2007 నుండీ 24గంటలు పని చేస్తున్నారని ఆరోగ్య శ్రీ పథకం కింద లక్షల మంది కి అపరేషన్లు జరగటానికి క్షేత్ర స్థాయిలో ఆరోగ్య మిత్రల పాత్ర మరువలేనిదనీ నెమ్మాది అన్నారు.18 సెప్టెంబర్ నుండీ రాష్ట్ర వ్యాపితంగా సమ్మె చెస్తున్నారు. ఆరోగ్య మిత్రాలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ గా గుర్తించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 22,750 రూపాయలు ఇవ్వాలని, ఆరోగ్య మిత్ర వేతనాలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా ట్రస్ట్ ల ద్వారా ఇవ్వాలని, రాబోయే పీఆర్సీ ప్రకారం 35000 రూపాయలు ఇవ్వాలని, అదనంగా టీ ఏ, డీ ఏ లు ఇవ్వాలని,16 సవంత్సరాల నుండీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన ఆరోగ్య మిత్రలను తిరిగి మండల కేంద్రాలకు పంపాలి.వివిధ కారణాలతో చనిపోయిన వారికి 50 లక్షల ఎక్స్ గ్రెసియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని వివిధ డిమాండ్స్ లతో కూడిన వినతిత్రాన్ని కలెక్టర్ కార్యాలయం ఏవో కు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షుడు చత్రు నాయక్, రమేష్, వేణు గోపాల్ రెడ్డి సురేష్, కిషోర్, సుజాత, గఫార్, మధు, బద్రు, నరసింహ రావు, పులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికోద్యమం పై ఆంక్షలు ఎత్తివేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



2019 సమ్మె తర్వాత ఆర్టీసీలో కార్మికో ద్యమంపై ఆంక్షలు ఉన్నాయని నేటికీ ఆంక్షలను విధిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్నారని కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ప్రజాతంత్ర హక్కుల్ని కాపాడాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు.ఆర్టీసీలో దీర్ఘకాలికంగా పేరుకు పోయిన సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక డిపోలో కార్మికులు డిమాండ్ డే గా బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్న ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కార్మిక సంఘాలను అనుమతిస్తామని కార్మికోద్యంపై ఆంక్షలు ఎత్తివేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు . మహాలక్ష్మి పథకం వల్ల కార్మికులపై తీవ్రమైన పని భారం పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో 3000 కొత్త బస్సులను కొనుగోలు చేసి రెగ్యులర్ ప్రాతిపదికన అన్ని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీ లక్ష్మయ్య, రీజియన్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి శ్రీకంట్లం ,జమాల్ ,జి వి డి రావు ,అక్బర్ ,రవి ,పర్శరాములు ,శ్రీనివాస్ ,విక్రమ్ ,వీరయ్య ,అలివేలు ,మాధవి ,వాణీ,రేణుక ,ఎలేంద్ర ,చారి ,భాస్కర్ ,పాండు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై తన్వీదర్సింగ్ వ్యాఖ్యలకు నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీపై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ వ్యాఖ్యలకు నిరసనగా ఆలేరు మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో, పట్టణంలోని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దహనం చేశారు. భారత్ జోడోయాత్రతో ప్రజల నుండి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, నాయకులు కట్టగుమ్మల సాగర్ రెడ్డి, ఎమ్మెస్ విజయ్ కుమార్, నీల వెంకటస్వామి, సముద్రాల సత్యం,ఎగ్గిడి శ్రీశైలం, వల్లపు ఉప్పలయ్య , ముదిగొండ శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్దులు, ఆలేటి అనిల్, ఆలేటి పాండు, మన్నె సంతోష్ , చకిలం శ్రీను,జూకంటి సంపత్, కలగుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, భీమ గాని ప్రభు, మల్లేష్, నవీన్, శ్రీధర్, జావిద్, కర్ణాకర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి డిపోలో ఆర్టీసీ గ్రాండ్ హెల్త్ చాలెంజ్ పేరుతో గురువారం ఆర్టీసీ సిబ్బంది, వారి జీవిత భాగస్వామికి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు. వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, డిఎం శ్రీనాథ్, నల్లగొండ డిఎం ఆఫీస్ సూపర్డెంట్ మహేశ్వరి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎంవి .చారి ఆఫీస్ ఇంచార్జ్ విజయకుమార్, మెయింటినెన్స్ ఇన్‌చార్జ్ బెల్లి సత్తయ్య, భద్రత సిబ్బంది ఇంచార్జ్ ఇంద్రరెడ్డి, కంట్రోలర్ శ్రీనివాస్, పి బి చారి , సమత , సిబ్బంది తదితరులు హెల్త్ చెకప్ చేయించుకున్నారు. .

కాంగ్రెస్ నాయకునికి ఎమ్మెల్యే నివాళులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగళ్ల లింగం అనారోగ్యం తో గురువారం మృతి చెందారు. ఆలేరు ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ప్రమాణాలు వేసిన ఇవాళ అర్పించిన వారిలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిథిలమైన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలో శిథిలమైన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టి తాగునీటి అవసరాలకు నీరు అందించాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన శశిధర్ రెడ్డి కోరారు.. గురువారం మండల కేంద్రంలో పనిచేయని చేతి పంపులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలం లో సుమారు 290 కి పైగా చేతిపంపులు ఉన్నాయని, వాటిలో సుమారు 100 చేతిపంపులు మాత్రమే పనిచేస్తున్నాయ న్నారు. చేతిపంపులు అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామాల్లో త్రాగునీరు, గృహ అవసరాలకు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో చేతిపంపులు అందుబాటులో ఉండటం వల్ల విద్యుత్ సరఫరా లేకున్న ఎల్లవేళలా నీరు అందేదన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ నీటి సరఫరా వస్తుందన్న నేపంతో చేతిపంపులను మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్ మోటార్ల ద్వారా వచ్చే నీటిపై ఆధారపడినట్లయితే నీటి సమస్య నెలకుంటుందన్నారు. వెంటనే ప్రభుత్వం మండల పరిషత్ ద్వారా చేతిపంపుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలంలోని చేతిపంపుల నిర్వహణకు, మరమ్మత్తులకు గతంలో ఉన్న సిబ్బందిని తిరిగి కొనసాగించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని గ్రామాల్లో శిథిలమైన చేతిపంపులను పునరుద్ధరించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా జీవిత బీమా ఒక వరం

నవతెలంగాణ-హాలియా



గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ తీసుకు వచ్చిన జీవిత బీమా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరం లాంటిదని పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజా నరసింహ గౌడ్ అన్నారు. ఇటీవల నాయుడుపాలెం గ్రామానికి చెందిన ముడావత్ జగన్ నాయక్ రోడ్ ప్రమాదంలో మరణించారు .తపాలాశాఖలో జీవితబీమా చేయగా బీమా ద్వారా రూ.8,30,470 మృతుని భార్య ముడావత్ పార్వతి కి గురువారం పోస్టల్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా రాజా నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరసింహారెడ్డి, హజారిగూడెం బీపీఎం శ్రీనివాస్ రెడ్డి, రామడుగు బీపీఎం మంచికంటి శ్రీనివాస్, ఏబీపీఎం సయ్యద్ నుస్రత్ రఫీ, గ్రామస్తులు షేక్ జలీల్ పాషా, వీర్రాజు, జానపాటి బుగ్గయ్య, సత్యనారాయణ, చిమట బాల సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లాలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ కార్యాలయం నుండి కార్యాచరణ మొదలు పెడతామని తెలిపారు. మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, కవులు, కళాకారులు అంబేద్కర్ వాదులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాల మహానాడు జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అనంతరం మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు బూరుగుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, తలమల్ల హసన్, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పరిమి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకురాల సప్పిడి సావిత్రి, రాష్ట్ర నాయకులు గోలి సైదులు, సంద యాదగిరి, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోగరి విజయకుమార్, జిల్లా అధ్యక్షులు చింతమల బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు యాదగిరి, మాల మహానాడు నల్లగొండ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బోగారి అనిల్ కుమార్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అంగ్గరాజు స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




నవతెలంగాణ-అడ్డగూడూరు

ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే ఉద్దేశంతో నేడు ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డగూడూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూపాయలు రూ. 2 లక్షల రూపాయలు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల బిసి సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు, పట్టశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరిలి, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,పట్టశాఖ యువజన విభాగం అధ్యక్షుడు గూడెపు నరేష్, నాయకులు బాలెంల రాజు,బిఆర్ఎస్ బిసి సెల్ మండల కార్యదర్శి పయ్యావుల మత్స్యగిరి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేశం అన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చెయ్యాలని కోరుతూ ప్రజా భవన్ ముట్టడి బీఆర్ఎస్ పిలుపు మేరకు ప్రజా భవన్ ముట్టడికి బయలుదేరిన, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, గుండ్లగూడెం మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గంపల విజయ్ సముద్రాల కుమార్, రవి లని గురువారం ఆలేరు పట్టణంలో ఎస్ఐ రాజనీకర్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గంగుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి వైద్యాధికారిణి డాక్టర్ యామిని శృతి గురువారం నందనం సబ్ సెంటర్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి ఎర్రంబల్లి గ్రామాల పోషణలోపం ఉన్న చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అదనపు పోషకాహారము అందించాలని అంగన్వాడీ టీచర్లు సూచనలు ఇచ్చారు. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలని కోరారు. అదే మాదిరిగా చందుపట్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి రికార్డులు పరిశీలించారు దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులను త్వరగా లింక్ చేయాలని , రిస్క్రీనింగ్ ,ఫాలోఅప్ సేవ లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ తులసి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, ఏఎన్ఎంలు హరిదేవి, శోభ ,సుమతి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుములకు ఎక్సలెన్స్ జాతీయ పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు, పీఆర్‌టీయూ తెలంగాణ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు ,కవి,రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు డా.చిలుముల బాల్ రెడ్డికి తన కీర్తి కిరీటంలో మరో జాతీయ పురస్కారం దక్కింది. గురువారం హైదరాబాద్ రాంనగర్‌లో జరిగిన కార్యక్రమంలోహర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా బాల్ రెడ్డి ఈ పురస్కారం అందుకున్నారు. బాల్ రెడ్డి రెండు దశాబ్దాలకు పైగా విద్యా,సాహిత్య,సామాజిక సేవా రంగాల్లో చేసిన విశిష్ఠ సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డా.అద్దంకి రాజాయోనా, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ అధ్యక్షులు డా.రొయ్యూరు శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీడీ కార్మికుల కుటుంబాల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఉపకార వేతనాలకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈనెల 30 వరకు, ఇంటర్ డిగ్రీ ఆపై చదువులు చదివే విద్యార్థులు అక్టోబర్ 31వ తేదీ వరకు ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తులు చేసుకోవచ్చని కేంద్ర కార్మిక శాఖ ఆలేరు ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎస్ నిఖిల తెలిపారు. మండల కేంద్రంలో వారు గురువారం మాట్లాడారు. బీడీ కార్మికులు, లైమ్ స్టోన్, డోల మైండ్, మాంగనీస్, సినీ పరిశ్రమ, మైకా ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పిల్లల ఉపకార వేతనాలకు 2024-25 సంవత్సరానికి గాను ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లి,తండ్రి కార్మిక రంగంలో పనిచేసి ఉండాలని, సంవత్సర ఆదాయం పదివేల లోపు ఉండాలని చెప్పారు. ప్రీ మెట్రిక్ విద్యార్హత ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు దరఖాస్తు అర్హులని, పోస్టుమెట్రిక్ 11వ తరగతి నుంచి విద్యా వృత్తి విద్య డిగ్రీ పిజి కోర్సులు ఉపకారం వేతనాల కోసం అనుమతించబడతాయన్నారు. నేషనల్ స్కాలర్షిప్ ఫోర్టర్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆలేరు కేంద్ర కార్మిక ఆసుపత్రిలో స్వయంగా కలవవచ్చని చెప్పారు.

అన్న ప్రసాద కార్యక్రమం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రియాంక హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం పట్టణకేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదం కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్‌గుప్త, చెరుకు రాకేశ్, తాడూరి పరమేశ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, వర్కాల కుమార్‌గౌడ్, తొర్పునూరి బాబుగౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, తొర్పునూరి నర్సింహా, రవిగౌడ్, చెరుకు శ్రీను, తొర్పునూరి జంగయ్య, మల్లేశం, లింగస్వామి, చెవగోని మహేశ్, వెంకటేశం, శ్రీశైలం, కల్లెం నాగరాజు, నాగరాజుగౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నడిపే శక్తి లేకుంటే పక్కకు జరగండి

- సాగునీరు ఇవ్వడంలో జిల్లా మంత్రులు వైఫల్యం
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం చిత్తశుద్ధి లేకుంటే, ప్రభుత్వం నడిపే శక్తి లేకుంటే రేవంత్ రెడ్డి పక్కకు జరగాలని, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ప్రభుత్వానికి సూచించారు. నార్కట్‌పల్లి పట్టణంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి వందల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్న జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడంలో జిల్లా ఇద్దరు మంత్రులు వైఫల్యం చెందారని చిరుమర్తి ఎద్దేవా చేశారు. సాగర్ నుంచి గేట్ల మీదుగా వందల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్న జిల్లాలోని ఆయకట్టుకు నీరు ఇవ్వలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అక్టోబర్లో రిపేరుకు వచ్చిన ఎంఆర్పిలోని మోటారును ఇప్పటివరకు రిపేర్ చేయలేదని రైతుల పట్ల వారికున్న చిత్తశుద్ధితో తేటతెలమవుతుందన్నారు. ఏ ప్రభుత్వమైనా సాధారణంగా సీజన్ స్టార్టింగ్‌లోనే మరమ్మతులు పూర్తిచేసుకుని నీళ్ల తోడడానికి సిద్ధం చేసుకుంటుందని ఆగస్టు 31 వరకే రిపేర్‌లో ఉన్న మోటర్‌ను నడిపిస్తామని చెప్పిన అధికారులు నేటికీ దాన్ని సిద్ధం చేయలేదన్నారు. దీనివల్ల ఏఎంఆర్పి ఆయకట్టుకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు గుర్రంపోడు మండలంలోని డి సెవెన్ డిస్ట్రిబ్యూటర్ కింద 5000 ఎకరాలకు నీరు అంతంత మాత్రమే అందుతుందని, ఏఎంఆర్పి అతి పెద్దవి అయినా డి 37, డి 39 డి 40 కింద 20శాతం భూములకు కూడా నీళ్ల అంద లేదని చెప్పారు. నిత్యం ఈ డిస్ట్రిబ్యూటర్ల కింద రైతులు రోడ్లెక్కుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జిల్లాలో పంట ఎక్కువగా పడితే కొనలేమని ఆలోచనతోనే ప్రభుత్వం సూచన మేరకు నెల రోజుల నుండి నీటిని కిందికి వదులుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు అధికారులు స్పందించి రిపేర్‌లో ఉన్న మోటార్లను బాగు చేయాలని రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్ల కాలం పాటు ఎండాకాలంలో సైతం చెరువులు కుంటల్లో నీరు సమృద్ధిగా ఉండేదని చెప్పారు. బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును తీసుకొచ్చిన ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని, జలాశయంలో నీటిని నింపి భూగర్భ జలాలు పెంపొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితిమాజీ మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దోసపాటి విష్ణు పాల్గొన్నారు.

ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత్ రాజకీయాలకు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో కొంపెల్లి, చల్మెడ, కిష్టాపురం గ్రామాల మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలను గాడిలో పెట్టడంలో, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశ నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర కీలకమన్నారు. అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అని అన్నారు. ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య , కొంక రాజయ్య , ఎట్టయ్య , పగిళ్ల సైదులు , పి లింగస్వామి , జీడిమెట్ల సైదులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలి



నవతెలంగాణ- మునుగోడు

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రన్నించాలని మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు . గురువారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో వేదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేదిరే ఫౌండేషన్ ఛైర్మెన్ మేఘ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , ఆలయ ఛైర్మెన్ విజేందర్ రెడ్డి సహకారంతో కొంపెల్లి , మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు . ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు క్రీడలపై పట్టు పెంచేందుకు వేదిరే ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆలయ ఛైర్మెన్ వేదిరే విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు , గ్రామ పేరు జాతీయ స్థాయిలో తీసుకువచ్చి తల్లితండ్రులు గర్వించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ జీడిమడ్ల యాదయ్య , మోగుదాల శ్యామల , మోగుదాల లింగస్వామి , బోయపర్తి రాములమ్మ , పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి క్రీడల్లో గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం 68వ పాఠశాలల క్రీడల సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అండర్ 17 విభాగంలో టి.నిఖిల్‌రెడ్డి, అండర్ 14 వాలీబాల్ విభాగంలో ఎస్.సాయిగణేశ్, టి.హర్షిత్‌రెడ్డిలు ఎంపికయ్యారు. ఖోఖో అండర్ 17 విభాగంలో కె.రిత్విక, బి.నిఖిల్‌రెడ్డి, ఎ.సాహిత్‌రెడ్డి, అండర్ 14 విభాగంలో ఎ.సాత్విక్ ఎంపికైనట్టు ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు తెలిపారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు తదుపరి నిర్వహించే జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, క్రీడల ఉపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

'పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరిస్తాం'

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ అమలు చేయాలని లేని యెడల విధులు బహిష్కరిస్తామని సీఐటీయూ అనుబంధ సంఘం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రెసిడెంట్ పైల గణపతిరెడ్డి అన్నారు. గురువారం వారు కలెక్టరేట్ కార్యాలయంలో డిపిఓ సునందకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పెండింగ్ వేతనాలు వెంటనే అమలు చేయాలని అదేవిధంగా ఇన్సూరెన్స్ కూడా ఎండిఓలకు ఎంపీఓ పంచాయతీ సెక్రెటరీ సర్క్యులర్ ఇవ్వాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వము వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య, రెడ్డబోయిన ఐలయ్య, శంకర్, మాంద్ర శీను, పాపయ్య హనుమంతు, సువర్ణ, పెంటమ్మ, నరసమ్మలు పాల్గొన్నారు.

బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు గుండాల మండలాల మధ్య ఉన్న బిక్కేరు బిడ్జిని రెండు వరుసలు, వెడల్పు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మోత్కూరుకు వచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ బిక్కేరు బిడ్జి సింగిల్ ఉండటం వల్ల ఒక బస్సు కు మరో బస్సు ఎదురెదురుగా పడితే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ సింగిల్ బిడ్జి అక్కడక్కడ గుంతలు తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిడ్జిని వెంటనే రెండువరుసలు వెడల్పు చేసే చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం కోసం కృష్టి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, చల్లోజు నర్సింహ్మాచారి, పట్వారి అంజయ్య ఎర్రబెల్లి మధు, దేవాంజీ పాల్గొన్నారు.

'అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పది'

నవతెలంగాణ-బొమ్మలరామారం

అన్ని దానాల్లో కన్నా.. అన్నదానమే గొప్పదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానవత్ రాజేష్ నాయక్ అన్నారు.బొమ్మలరామారం మండలంలోని గోవిందా తండా గ్రామంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలోని గణేష్ మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం గణనాథుడికి ప్రత్యక్ష పూజలు చేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ...నిత్యన్నదానం చేసిన వారు మంచి స్థాయిలో ఉంటారన్నారు. అనంతరం వారికి గణేష్ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. కుల మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడం అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

పేద ప్రజల ఆరోగ్యం కోసం స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సేవాసమితి ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కొప్పుల రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలలో స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాలని విద్య, వైద్య రంగాలలో గ్రామీణ ప్రాంతాల లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలను సద్విని యోగం చేసు కోవాలని అన్నారు. ఈ కంటి పరీక్షల శిబిరానికి 165 మంది హాజరుకాగా 84 మందికి శాస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ బాధ్యులు ఎస్ కే సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, పోరండ్ల సత్తయ్య, బోళ్ల సోమిరెడ్డి, తంగెళ్ల వీరారెడ్డి, మహంకాళి కృష్ణమూర్తి, నగిరి పర్వతాలు, గొట్టిముక్కల గోపాల్ రెడ్డి , శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్ల మూసివేత

- ఎగువ నుండి తగ్గిన వరద ప్రవాహం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో బుధవారం నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్టుగేట్లను ఎస్ఎస్పీ అధికారులు మూసివేశారు. గురువారం ఉదయం 2 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల ఒక్కసారిగా వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో గేట్లను ఎస్ఎస్పీ అధికారులు పూర్తిగా మూసివేయడం జరిగింది. శ్రీశైలం జలాశయం జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 59,068 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 311.4474 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,069 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 2236 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 4613 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 38,318 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల అభివృద్ధి ప్రదాత ప్రజలు మెచ్చిన నాయకురాలు మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి గజమాలతో ఎంపీపీ దంపతులను సన్మానించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని 26 ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి 5000 మంది పైచిలుకు విద్యార్థులకు ఉచితంగా ఐస్క్రీమ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1100 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ షూ, టై, బెల్ట్‌లను అందజేశారు. స్థానిక పోలీస్ ఎదుట రూ.1,60,000 విలువగల ట్రాఫిక్ భారీ కెడ్లను ఎస్ఐ రామ్మూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాదుగుల యాదగిరి, కొండమల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, మాజీ ఎంపీటీసీలు జగన్‌నాయక్, రాజు నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి శంకర్, మంగ్య నాయక్, ఏకుల సురేష్, వసుకుల బక్కలయ్య, బచ్చనబోయిన శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో గణేష్ ఉత్సవం ప్రశాంతం

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయాత్ర గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలాంటి వివాదాలు లేకుండా అధికారుల సూచనల మేరకు గణేష్ నవరాత్రులు, శోభాయాత్ర, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకున్న ప్రజలకు, భక్తులకు, ఉత్సవ కమిటీలకు, సమన్వయంతో పని చేసిన అధికారులకు, ఏర్పాటు చేసిన సిబ్బందికి పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని తెలిపారు. ఇలాంటి సంకృతిని భవిష్యత్తులో కొనసాగించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. సమన్వయంతో పని చేసిన అధికారులు అందరికీ, బందోబస్తు విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలి



- డిఎస్పీ రవి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డిఎస్పీ జి రవి అన్నారు. గురువారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో డాక్టర్ వినోద్, డాక్టర్ నిఖిత ల సారథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భవ్య పిల్లల ఆసుపత్రిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి సంపూర్ణ నమ్మకం కలిగించేలా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.ప్రతి పేద వారికీ కూడా మంచి వైద్యం అందిస్తే ఆసుపత్రి కి గొప్ప పేరు ప్రతిష్టలు పెరుగుతాయని తెలిపారు. పట్టణంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నారు. అనంతరం డాక్టర్ వినోద్, డాక్టర్ నికితలు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ తో పాటు పిడియాట్రిక్ సేవలు అందుబాటులో ఉన్నాయని, నెలలు నిండని పిల్లలకు తమ వద్ద ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎమర్జెన్సీ కేసులు పాయిజన్, పాము, తేలు కాటుకు ఆసుపత్రిలో వైద్య సేవలు అందించబడునని, అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు ఫోటోథెరపి సౌకర్యంతో పాటు ఆక్సిజన్ అందించే సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తామని చెప్పారు. సూర్యాపేట పరిసర ప్రాంత ప్రజలు తమ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెద్దపంగు కవిత, ఆసుపత్రి సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.

పైకోర్టు తీర్పు వచ్చేవరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చొద్దు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పైకోర్టు తీర్పు వచ్చేవరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చొద్దని జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, వలి, చీర పంకజ్ యాదవు అన్నారు. గురువారం నల్గొండ జిలా కేంద్రంలో వీటి కాలనీ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో వారు మాట్లాడారు. నిబంధనల మేరకు నాటి మంత్రివర్గ ఆమోదంతో ఆగ్రో సంస్థకు చెందిన ఎకరం భూమి తాము ప్రభుత్వ నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి తీసుకొని అందులో పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేశామని తెలిపారు. అందులో మూడేండ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కక్షపూని అనేక సమావేశాలలో పార్టీ కార్యాలయాన్ని కులగొట్టాలని అధికారులను ఆదేశించిన విషయం మీ అందరికి తెలిసిందేఅన్నారు. అప్పటి కమిషనర్ మేము అన్ని పత్రాలు మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం అనుమతి కోరుతూ దాఖలు చేసినప్పటికీ ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవు అని మమ్ము మభ్యపెట్టి తాత్సర్యం చేశారన్నారు మున్సిపాలిటీ వారు మాకు నోటీసులు ఇచ్చినప్పుడు తాము ఫైన్ తో డబ్బులు చెల్లిస్తామని నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరినా మంత్రి ఆదేశంతో తిరస్కరించారన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో హైకోర్టును తాము ఆశ్రయించామని కానీ కోర్టు తీర్పు మాకు అనుకూలంగా రాలేదన్నారు. కోర్టు తీర్పును ఆసరా చేసుకున్న కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్జిమెంట్ కాపీ రాకముందే జెసిబి లు బుల్డోజర్లతో కార్యాలయాన్ని కులగొట్టాలని చూస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. జడ్జిమెంట్ కాపీ అందిన వెంటనే మేము పై కోర్టు లో అప్పీల్ చేస్తామని అప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అంతవరకు పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ అవసరాలకు సమావేశాలకు వాడుకోవచ్చని పైకోర్టు తీర్పు వచ్చాక నిర్ణయం తీసుకోవచ్చని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా కూల్చడాలే తప్ప.. నిర్మించడాలు లేవని తమ హయాంలో ఎన్నడూ కూడా ఇలాంటి పనులు చేయలేదని ఏ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయాలని చూడలేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ విషయమై స్పందించి, ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టాలని కోరారు. అనంతరం ఆ పార్టీ జిల్లా ధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సమావేశంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి.. సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్రావు, కౌన్సిలర్ మారగోని గణేష్, జమాల్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, ఊట్కూరు సందీప్ రెడ్డి, నారగోని నరసింహ మోదుగురాజ వర్ధన్ రెడ్డి, పేర్ల అశోక్, శంషుద్దీన్, కిరణ్ ప్రణీత్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా సౌమ్యశ్రీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ సౌమ్యశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం ఆదేశాలు మేరకు మరియు పరిపాలన సౌలభ్యం కొరకు పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సీతామహాలక్ష్మి ని మేళ్లచెరువు ఆరోగ్య కేంద్రం కు కేటాయించగ నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సౌమ్యశ్రీని పెంచికల్ దిన్న ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బాధ్యతలను స్వీకరించారు



చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణాన్ని చెత్తరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.స్వచ్ఛత హి సేవ 2024 పోస్టర్ ఈవెంట్ నిగురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి శ్రీనివాస్ తో కలిసి ఆమె ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణ లో భాగంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం ఈనెల 15 నుండి అక్టోబర్ 2 వరకు పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఆర్పీ లతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల ,కళాశాల విద్యార్థులు, ఎన్జీవో సంస్థలు, అసోసియేషన్లు ప్రభుత్వ ఆఫీసులు, పబ్లిక్ పరిసర ప్రాంతాలు ,పట్టణ ప్రజలందరి సహకారంతో శ్రమదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, ఆర్పీలు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో అండర్ పాస్‌తో అంధకారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేటబిజనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్ తో ఎంతమంది జీవితాలు అంధకారం అవుతాయని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని, మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. అండర్ పాస్ తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, సుమారు 300 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. ఈ విషయం ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో అధికారులకు విన్నవించి నిరసనలు కూడా తెలియజేశామని పేర్కొన్నారు. ప్రజాభి ప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలి కానీ ప్రజా వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని పెద్దగూడెం గ్రామపంచాయతీ జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మారం రవీందర్ నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలోని ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు రేపాల అశోక్, మధుబాబు, శ్రీనివాస్ రెడ్డి, అరుణ, చంద్రకళ, క్రాఫ్ట్ టీచర్ అరుణ గ్రామస్తులు, యువకులు ఆనందం వ్యకం చేశారు. రెండు మూడు రోజుల్లో తరుపున సన్మానకార్యక్రమం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి తెలిపారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలుకి ఘనసన్మానం

మండలం లోని పాల్తితండ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న జ్యోతి నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల పాల్తితండ గ్రామ నాయకులు పాల్తి శంకర్ నాయక్, పాల్తి హరిలాల్ నాయక్, దేగావత్ జగన్ నాయక్, సంఘ బంధం అధ్యక్షురాలు పాల్తి మంజుల, బాణావత్ రతన్ లాల్, పాల్తి పీక నాయక్, బాణావత్ అనిల నాయక్, గ్రామస్తులు, యువకులు ఘనంగా శాలువా కప్పి సన్మానం చేశారు, అనంతరం సీట్లు పంపిణి చేశారు.

అభ్యంతరాలుంటే దరఖాస్తు చేయొచ్చు

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ సరోజ పావని తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.ఈ మాట్లాడుతూ పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26 లోగా పరిష్కరించనున్నట్టు తెలిపారు. తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈనెల 28న ఆయా గ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగింపు, అడ్రస్ చెంజ్ ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డులో అడ్వైజరీ కమిటీని నియమించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వెల్ఫేర్ బోర్డులో నిధులు దారిమల్లకుండా ఉండడానికి అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ మండలం అప్పాజీపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ యూనియన్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి వెల్ఫేర్ బోర్డులు సాధించుకున్నారని ఆ వెల్ఫేర్ బోర్డు నుండి కార్మికులకు సుమారు 11 రకాల స్కీములు కార్మికులకు అందుతున్నాయని అందులో ప్రభుత్వం తన పని నుండి తప్పుకోవడానికి నాలుగు రకాల స్కీములను టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పజెప్పి వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న కార్మికులు పెద్ద ఎత్తున చలో కమిషనరేట్ అంజయ్య భవన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గ్రామ అధ్యక్షులు కాసర్ల వెంకన్న, కార్యదర్శి జాగటి మురళి, బొప్పని వెంకన్న, పోలే సైదులు, పోలే శంకరయ్య, గంగుల సైదులు, కట్ట మహేందర్, రేణుక, సంధ్య, మేడిపల్లి చంద్రయ్య, బొప్పని శ్రీను, పోలే ప్రేమయ్య, కాసర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





డ్రోన్‌తో మందుల పిచికారి పై శిక్షణ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మారుతున్న వాతావరణం, నూతన సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా వరిలో డ్రోన్ ను ఉపయోగించి తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో మందులు పిచికారి చేసుకోవచ్చని, డ్రోన్ పిచికారి ద్వారా సమయం మందు ఆదా అవు తుందని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఎ నరేష్, కిరణ్ లు అన్నారు.గురువారం మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో భారతీయ వరి పరిశోధన సంస్థ-హైదరబాద్ %డ% ఎస్బీఐ, ఫౌండేషన్ సీఎస్ఆర్ సహకారంతో నేరుగా విత్తే వరిసాగు-యాజమాన్య పద్ధతులు, డ్రోన్ తో మందుల పిచికారి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేరుగా విత్తే వరిసాగు అయిన వరిలో డ్రం సీడర్ లేదా వేదజల్లె పద్దతిలో నేరుగా వరి వలన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చు అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా వర్షాలు సకాలంలో కురవక, నార్లు పోయడం మరియు నాట్లు వేయడం ఆలస్యం అవడం వల్ల వరి దిగుబడులు తగ్గుతున్నాయి అన్నారు. అదేవిధంగా కలుపు యజమాన్యం, నీటి మరియు ఎరువుల యజమాన్యం పై అవగాహణ కల్పించారు. తర్వాత వరి పంటలలో డ్రోన్ పిచికారీ పై అవగాహన కల్పించారు మరియు చీడపీడల యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే- గడ్డిపల్లి ప్రోగ్రాం కంప్యూటర్ ఎ.నరేష్ రైతులు ఎస్.లింగయ్య, కె.నాగరాజు, కె.వీర శంకర్యో, అయోధ్య రాములు, మహేష్ ,గోవర్ధన్ మరియు వ్యవసాయ విద్యార్థులు ఎ. భరత్ రెడ్డి ఎస్. దత్త సాయి, టీ. జాన్ ,ఒ. రఘుపతి రెడ్డి ,వి. వేణు, జహీర్ తదితరలు పాల్గొన్నారు.

రైతు పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రైతులకు పంట పెట్టుబడి సాయం ప్రభుత్వం వెంటనే అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఫత్తేపురం గ్రామంలో జరిగిన ఆ పార్టీ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. వానాకాలంలో వరి పంట సాగు చేసి సగం రోజులు దాటిన నేటికి ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం అందించడంలో విఫలమయ్యిందని విమర్శించారు. గ్రామసభలో మడుపు దేవయ్య రెండోసారి శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చ సోమయ్య,పార్టీ నాయకులు ఆరే వెంకటయ్య, పెద్దపంగా సామేలు,పెద్దపంగా వెంకటయ్య,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2 నుండి పాఠశాలలకు దసరా సెలవులు

నవ తెలంగాణ -మిర్యాలగూడ టౌన్

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు అక్టోబర్ రెండవ తేదీ నుండి 14వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించింది ఆయా పాఠశాలకు ఉత్తర్వులు జారీ అయినాయి ఈ సెలవులను ప్రైవేట్ పాఠశాలలు కూడా అనుసరించారని పేర్కొన్నారు 15వ తేదీ పాఠశాలలు పూనా ప్రారంభమవుతాయి అక్టోబర్ మూడో తేదీన బతుకమ్మ పండుగఉన్నప్పటికీ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ సెలవులను రెండవ తేదీ నుండి ఇవ్వనున్నారు ప్రైవేట్ పాఠశాలలు తమ హాస్టళ్లకు అక్టోబర్ ఒకటో తేదీ నుండి సెలవులు ప్రకటించనున్నారు సెలవుల ప్రకటనతో విద్యార్థులు తమ సంతోషాన్ని ప్రకటిస్తున్నారు

6వ తేదీ నుండి ఇంటర్మీడియట్ సెలవు

ప్రభుత్వ పాఠశాలకు రెండవ తేదీ నుండి సెలవులు ప్రకటించింది అదేవిధంగా రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలకు అక్టోబర్ ఆరో తేదీ నుండి 14వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించనుంది ప్రైవేట్ కళాశాలలో విద్యాబోధన జరిగితే ఆ కళాశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు

లడ్డూ వేలం రూ.36,516

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

శ్రీ వేణుగోపాలస్వామి యువక మండలి గోపలాయపల్లి ఆధ్వర్యంలో గురువారం జరిగిన.లడ్డు వేలం పాట లో లడ్డూ 36,516 రూపాయలకు డిల్లి కిరణ్ , పవిత్ర దక్కించుకున్నారు. అదేవిధంగా కలచెంబు ను 7,516/- రూపాయలకు బైరు చిన్న గోపాల్ ,పద్మ దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. జాని. రామకృష్ణ. అర్జున్. శ్రీకాంత్. సాయి. భాను. శ్రీకాంత్. అనిరుధ్. వేణు. వేణు. అంజి. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్యంతోనే స్వచ్ఛత

నవతెలంగాణ-తిరుమలగిరి

మెరుగైన పారిశుధ్య నిర్వహణతోనే గ్రామాలు, పట్టణాలు స్వచ్ఛతగా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు అన్నారు.గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వవార్డులో పాఠశాల ఆవరణలోని స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేయించడం మరియు 5వవార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలను శుభ్రం చేయిస్తూ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మెరుగైన పారిశుధ్య నివారణతోనే స్వచ్ఛ గ్రామాలుగా పట్టణాలుగా, రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్, ఎన్విరామెంట్ ఇంజనీర్,వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ మహిళా సంఘాల సభ్యులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పై అవగాహన

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో గ్రామపంచాయతీ ముసాయిదా వార్డుల వారీగా ఓటర్ జాబితా పై అవగాహన కనిపిస్తూ కల్పిస్తూ గురువారంనార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో. అవగాహన సదస్సును నిర్వహించారు. ఓటర్ జాబితాలో చిరునామా తప్పుగా ఉంటే, సరి చేసుకోవడానికి ఈనెల21 వరకు అవకాశం ఉందని ఎంపీడీవో బి సుధాకర్ రాజకీయ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు చింతపల్లి బయన్న, దూదిమెట్ల సత్తయ్య, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, శ్రీపతి గణేష్, శ్రవణ్ కుమార్, మల్గా బాలకృష్ణ , కొత్త నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో జి.మున్నయ్య ఓటరు జాబితా పై వివిధ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను అన్ని గ్రామ పంచాయతీలలోని నోటీస్ బోర్డ్ పై అంటించడం జరిగిందని ఓటరు జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలు,టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న,పాక నగేష్ యాదవ్,పగిళ్ల హరీష్,గిరి విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం :మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో గ్రామపంచాయతీ వారిగా ఓటర్ లిస్ట్ పై మండల రాజకీయ పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లలో మార్పులు ఏవైనా ఉంటే ఈ నెల 21వకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుండి సమరం, బీజేపీ నుండి జమ్ము రమేష్, సీపీఐ(ఎం) నుండి చలకాని మల్లయ్య, టీడీపీ నుండి నీతి సత్యనారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎల్లంల పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.



తిరుమలగిరి

చందూరు : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 14 నుండి 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని ఇన్చార్జి ఎంపీడీఓ మాధవరెడ్డి తెలిపారు.గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని అట్టి జాబితా పై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాల :స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు నేపథ్యంలో ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోగా తెలపాలని ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి కోరారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీ నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో 18 గ్రామపంచాయతీల ఉన్నాయని వార్డుల వారీగా ముసాయిదా జాబితాను పరిశీలించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. మృతి చెందిన వారి పేర్లు. వేరే ఊర్లలో ఉంటున్న వారి పేర్లు ఉంటే అభ్యంతరాలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల:గ్రామ పంచాయతీలల్లో వార్డుల వారీగా విభజించిన గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాను చూపించడం జరిగిందని.... ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకముగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఈనెల 21 లోపు తెలపాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, పంచాయతీ సెక్రటరీలతో గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని గ్రామాల్లో వార్డువారిగా విభజించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలని పార్టీల నాయకులను కోరారు. సమావేశంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీఓ ఆడెపు దయాకర్, సూపరిండెంట్ విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

తిరుమలగిరి :రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల వెల్లడించిన గ్రామపంచాయతీ ఓటర్ జాబితా ముసాయిదాపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అన్నీ రాజకియ పార్టీల మండల అధ్యక్షులతో,నాయకులతో ఎంపీడీవో బి లాజర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.వార్డుల వారీగా గ్రామాలలో ఓటరు జాబితాలో తప్పు ఒప్పులు గానీ ఉంటే సవరణకు అభ్యంతరాలను, సూచనలు,స్థానికంగా లేనివారి తొలగింపులు వంటివి తెలుపవచ్చన్నారు. ఈనెల 21లోగా ఈ ప్రక్రియ ముగించాలని తెలిపారు.తుది జాబితా ఈ నెల ఆఖరికల్లా ప్రచురించడం జరుగునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కే నరసింహారావు, ఎంపీఓ ఎ. భీమ్ సింగ్, వివిధ పార్టీల మండల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు అందించాలని టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ప్రవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సేవలను గుర్తిస్తూ స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం నందు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజలి స్కూల్ ప్రిన్సిపల్ అలక. సైదిరెడ్డి ఉపాధ్యాయులు జానకి రాములు, నాగమణి టిపిటిఎల్ జిల్లా నాయకులు మామిడి జానకి రాములు.ఉపేంద్ర చారి, గోవర్ధన్ రావు.జనార్దన నాగరాజు.నాగలక్ష్మి, సూజత .సత్య.శ్రీనివాస్ రెడ్డి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా విజయ్‌కుమార్

నవతెలంగాణ -అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెంలో నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశంలో కార్యదర్శిగా కొమ్ము విజయకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులుసు సత్యం దేవరకొండ యాదగిరి అబ్బులు శిగ వెంకన్న, చిన్న పోయిన వీరయ్య చింతల రాములు శిగ రవికుమార్, శిగ వినయ్, శ్రీనివాస్, శ్రీకాంత్, సూరి యాదగిరి, పర్దేపాటి రాములు, పగిడిమరి సౌందర్య, లలిత, రింగు శ్రీరాములు, శిగ శ్రీరాములు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర మహత్యం చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి, సంతోషి యూత్ ఆధ్వర్యంలో సంతోషిమాత దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన, గణనాథుని నవరాత్రులలో భాగంగా, శ్రీవిఘ్నేశ్వర మహత్యం చిత్రాన్ని యూత్ సభ్యులు ప్రదర్శించారు. చిత్రాన్ని కాలనీ చెందిన మహిళలు పిల్లాపాపలతో కలిసి వీక్షించారు. గత 30 సంవత్సరాల క్రితం ఘనపాతి నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద పలు చిత్రాలను ప్రదర్శించే వారని గుర్తు చేసుకున్నారు. సినిమా పూర్తయ్య వరకు ఆసక్తిగా చూశారు. కాలనీకి చెందిన మహిళలు, యువకులు, పిల్లలు కుటుంబ సమేతంగా సామూహికంగా ఒకచోట సినిమా చూడడం ఆనందంగా ఉందని, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి యూత్ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోషణ మాసోత్సావాలు

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలోని మర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ పోషణ మాసోత్సావాలు పురస్కరించుకొని జాతీయ పోషక ఆహార సంస్థ తార్నాక ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ హారిక, శ్రీలత పోషకాహారం యొక్క ప్రాధాన్యత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం పోటీలు నిర్వహించి, గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మల జ్యోతి, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు ముఖీత్, నాగజ్యోతి పాల్గొన్నారు, ప్రధానోపాధ్యాయులు పగిడి పల్లి నిర్మల జ్యోతి గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపి, జాతీయ పోషక ఆహార సంస్థ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

నవ తెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధి దురాజ్‌పల్లి సమీపంలోని వస్త్రం తండా దగ్గర చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వస్త్రం తండలో నిర్మాణంలో ఉన్న సరిత ప్యాలస్ వాచ్ మెన్‌గా పనిచేస్తున్న పుల్లూరి హుస్సేన్, వయసు (28) రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి అతివేగంగా వస్తున్న ఏపీ 16 డిపి 7678 నెంబర్ గల కార్ డ్రైవర్ తన కారును అతివేగంగా నడుపుకుంటూ వచ్చి హుస్సేన్ ను ఢీకొనడంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు.



రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల గ్రామానికి చెందిన మిర్యాల ప్రతాపరెడ్డి(63) అతను ఇంటి నుండి నడుచుకుంటూ తన పొలం వద్దకు వెళ్తుండగా సూర్యాపేట వైపు నుండి స్కూటీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో అతని తలకు ఇతర చోట్ల బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతు చనిపోయారు. మృతుని కుమారుడు వీరారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై బి వెంకటరెడ్డి, తెలిపారు.

అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడోత్సవాలు

జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచాలని ఆశాభావం

ఉత్సాహంగా పాల్గొన్న వివిధ పాఠశాలల బాలికలు

నవతెలంగాణ-రాజాపేట

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం రాజపేట మండల స్థాయి క్రీడోత్సవాల ప్రారంభం అట్టహాసంగా జరిగింది. రాజపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మొదటిరోజు వివిధ పాఠశాలల బాలికలు ఖో.. ఖో.., వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీపడి పాల్గొన్నారు. తమ ప్రతిభను కనబరిచారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.14 నుంచి 17 సంవత్సరాల లోపు బాలికలు ఈ క్రీడలలో పాల్గొన్నారు. మొదటగా ఇట్టి 68వ, ఎస్. జి. ఎఫ్. రాజపేట మండల స్థాయి టోర్నమెంటు పురస్కరించుకొని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమానికి పి. మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఆశ బేగం లు వ్యవహరించగా మండల్ నోడల్ ఆఫీసర్ చందా రమేష్, రఘునాథపురం ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, చల్లూరు ప్రధానోపాధ్యాయురాలు వసంత, బేగంపేట హెచ్ఎం శోభ, సోమవారం హెచ్ఎం శ్రీనివాసులు, నమిల హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, సింగారం ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, పారుపల్లి హెచ్ఎం శశి కుమార్, బొందుగుల హెచ్ఎం ప్రభాకర్, కురారం ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, రాజపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కార్యక్రమానికి భోజనాలు అందిస్తున్న దాత గౌటే లక్ష్మణ్, అన్ని పాఠశాలల పీడీలు పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపిక కావాలని రాజపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, ఉద్యోగాల భర్తీలో కూడా స్పోర్ట్స్ కోట ఉండడంవల్ల ఆటల పట్ల విద్యార్థులు మరింత ఉత్సాహం చూపాలని , ఆటల వల్ల ఆరోగ్యం శరీర దారుఢ్యం మేధాసంపత్తి పెరుగుతుందన్నారు. ఏ క్రీడలలో విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారో అట్టి విషయాన్ని గుర్తించి మండలంలోని పీడీ లందరూ సమిష్టిగా కృషిచేసి వారి నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడలలో గుర్తింపు వచ్చేలా రాణించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడాలను ప్రారంభించారు. భోజన దాతలు గౌటి లక్ష్మణ్ సంధిలా భాస్కర్ గౌడ్ లను, బహుమతి దాతలు ఆరుట్ల సుశీల లకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. దాతల ప్రోత్సహం ఎంతో గొప్పదని వారు ప్రశంసించారు. ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ బెజ్జం బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, మధుసూదన్ తదితరులున్నారు.



మండల స్థాయి క్రీడాపోటీలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శుక్రవారం జరగనున్న మండల స్థాయి 68వ పాఠశాలల క్రీడల్లో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. క్రీడా మైదానాన్ని ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, మంజుల, వాయమ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, కవిత నాగలక్ష్మి, శివ, సందీప్ ,రాము, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.